
నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకిన తండ్రి, ఇద్దరు పిల్లలు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు


రాబోయే మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచం

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శనివారం 13 జూన్, 2026 | సంపుటి : 05 / సంచిక : 130/ పేజీలు : 12 / వెల : రూ.5/-




## గ్రామసభ బలపడితేనే దేశం బలపడుతుంది..!!

**ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే..!!**

- రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయం
- ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారు
- ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాం
- విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ సమిష్టి ప్రయత్నాలు ఫలించాయి
- ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చింది
- రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది
- రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్....
- కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలి : పవన్ కల్యాణ్

2



## రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక

రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు.



## వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి... కేంద్రం ఆక్సిజన్ ఇచ్చింది

**స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం..**

**హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నాం**

**సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి..**

**ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుంది**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**తిరుపతి:** స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి.. ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. " నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

..2వ పేజీలో

# రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు.. వేస్తున్నాం..!!

**గత ప్రభుత్వం సమస్యలను వదిలి వెళ్లింది..**

**వారి భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు**

- అన్నింటినీ అధిగమిస్తూ సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలన అందిస్తున్నాం
- రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం...అధికారాన్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నాం
- ప్రతి పౌరుడిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వర్గాన్ని గెలిపించడమే అజెండాగా పని చేస్తున్నాం
- కేంద్ర ప్రభుత్వ సహకారం, ఇటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భాగస్వామ్యంతో
- స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాం : సీఎం చంద్రబాబు






ఏపీలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, సమస్యలను వదిలి వెళ్తే.. అన్నింటినీ అధిగమిస్తూ సుపరిపాలనను అందిస్తున్నామన్నారు.

**అమరావతి జూన్ 12:** ఏపీలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, సమస్యలను వదిలి వెళ్తే.. అన్నింటినీ అధిగమిస్తూ సుపరిపాలనను అందిస్తున్నామన్నారు. రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

**రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు: సీఎం**

'ఐదు కోట్ల మంది ప్రజల అపార నమ్మకంతో ప్రజాప్రభుత్వం బాధ్యతలు చేపట్టి నేటికి సరిగ్గా రెండేళ్లు. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, సమస్యలను వదిలి వెళ్తే... అన్నింటినీ అధిగమిస్తూ సంక్షేమం -అభివృద్ధి- సుపరిపాలన అందిస్తున్నాం. అధికారాన్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నాం. ప్రతి పౌరుడిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వర్గాన్ని గెలిపించడమే అజెండాగా పని

..2వ పేజీలో




## 'ఉత్తమ వైద్యం అందిస్తాం'..!!

**చిన్నారి ఆర్యాంశ్‌కు సీఎం రేవంత్ అండ**

స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (SMA) టైప్-2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.

**హైదరాబాద్ :** స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్-2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ. 1.5 కోట్లు అవసరం. జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. దీంతో ప్రజల సహకారంతో ఇప్పటివరకు రూ. 75 లక్షలను తల్లిదండ్రులు సేకరించారు. మరో రూ. 75 లక్షలు కావాల్సి ఉండగా.. ఆ నిధుల సమీకరణకు ప్రభుత్వ సాయంపై ఆశలు పెట్టుకున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, కావాల్సిన నిధులపై యూట్యూబర్ ఆదిరెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిరెడ్డి పోస్ట్‌కు సీఎం వెంటనే స్పందించారు. 'చిన్నారికి ఉత్తమ చికిత్స అందేలా

..2వ పేజీలో

# ఎల్ నినో... 'ముప్పు'.. 'పొంచి'..ఉంది..!!

**నీటిని కాపాడుకోండి.. రాష్ట్రాలకు ప్రధాని మోదీ హెచ్చరిక!**

- దేశంలోని అన్ని రాష్ట్రాలు నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- భారతదేశంలో రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంది
- నిపుణులు...ఎల్ నినో పరిస్థితులు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని వెల్లడి
- ప్రధాని మోదీ నీటి సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలని రాష్ట్రాలకు సూచన..
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ముప్పుగా కాకుండా అవకాశంగా చూడాలి : ప్రధాని మోదీ

వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావాలపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాలను అప్రమత్తం చేశారు..




నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశంలో మాట్లాడిన ఆయన, దేశంలోని అన్ని రాష్ట్రాలు నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రాబోయే వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. 28 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో "వికసిత భారత్‌ఏ2047 కోసం సమ్మిళిత మానవ అభివృద్ధి" అనే అంశంపై చర్చ జరిగింది.

..2వ పేజీలో

వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావాలపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాలను అప్రమత్తం చేశారు. నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశంలో మాట్లాడిన ఆయన, దేశంలోని అన్ని రాష్ట్రాలు నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రాబోయే వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. 28 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో "వికసిత భారత్‌ఏ2047 కోసం సమ్మిళిత మానవ అభివృద్ధి" అనే అంశంపై చర్చ జరిగింది. ప్రపంచ వాతావరణ సంస్థ (WMO) ఇప్పటికే 2026 మధ్యకాలం నుంచి ఎల్ నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఎల్ నినో ప్రభావం వ్యవసాయం, నీటి వనరులు, గ్రామీణ జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా భారతదేశంలో రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్ నినో అనేది మధ్య, తూర్పు పసిఫిక్

## రప్పా..రప్పా అంటే చూస్తూ... ఊరుకునేది లేదు..!!

- ఈ రెండేళ్ల పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు ఏమీలేవు
- "వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించా...
- దేవుడితో పెట్టుకుంటే ఏం జరుగుతుందో ఇవాళ అనుభవిస్తున్నారు
- ఒక్క మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడిని చంపేశారు..
- రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ...
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. హామీలన్నీ నెరవేరుస్తున్నాం..
- మహిళలకు ప్రత్యేకంగా వర్సిటీ ఏర్పాటు చేశారు : మంత్రి లోకేశ్

..2వ పేజీలో



**తిరుపతి:** ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలనలోనే ప్రజలకు స్వేచ్ఛ లభించిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్

# ఎల్ నినో ముప్పు పొంచి ఉంది..!!

**(మొదటిపేజి తరువాయి)** మహాసముద్రంలోని సముద్ర జలాలు సాధారణం కంటే అధికంగా వేడెక్కే వాతావరణ పరిస్థితులు. దీని ప్రభావంతో భారతదేశంలో రుతుపవన వర్షాలు బలహీనపడటం, వడగాలులు పెరగడం, కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. జపాన్ వాతావరణ శాఖ సహా పలువురు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు కూడా ఎల్ నినో పరిస్థితులు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ నీటి సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలని రాష్ట్రాలకు సూచించారు. వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పరిరక్షణ, సాగునీటి సమర్థ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు సమన్వయంతో కూడిన జాతీయ కార్యాచరణ అవసరమని అన్నారు. అంతేకాకుండా దేశ ఆర్థికాభివృద్ధి, స్వావలంబన లక్ష్యాలపై కూడా ప్రధాని దృష్టి సారించారు. పునరుత్పాదక ఇంధనం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల వినియోగం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ముప్పుగా కాకుండా అవకాశంగా చూడాలని పేర్కొన్నారు. అదే సమయంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం వంటి కొత్త సవాళ్లపై రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.




## రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం..!!

**(మొదటిపేజి తరువాయి)** చేస్తున్నాం. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ... రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం. రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో అడుగడుగునా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ప్రజల తరఫున ధన్యవాదాలు చెబుతున్నాను. అటు కేంద్ర ప్రభుత్వ సహకారం, ఇటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ రెండేళ్ల ప్రయాణంలో అండగా ఉన్న రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను. రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసేందుకు ప్రజల మద్దతు, సహకారం కోరుతూ...జై ఆంధ్రప్రదేశ్!' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## రప్పా..రప్పా అంటే చూస్తూ.. ఊరుకునేది లేదు..!!

**(మొదటిపేజి తరువాయి)** మాట్లాడుతూ.. ఈ రెండేళ్ల పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు ఏమీలేవన్నారు. "వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించా. దేవుడితో పెట్టుకుంటే ఏం జరుగుతుందో ఇవాళ అనుభవిస్తున్నారు. గొడ్డలిపార్టీ అరాచక పాలన చూశాం.. ఎన్నో దారుణాలు జరిగాయి. ఒక్క మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడిని చంపేశారు. డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపేసి డోర్ డెలివరీ చేసిన ఘటన చూశాం. తెదేపా జెండా లేకుండా చేస్తామని నాడు వైకాపా నేతలు అన్నారు. ఇవాళ ప్రజలే వైకాపా జెండా పీకేశారు.. టీమ్ 11 తీర్పు ఇచ్చారు. రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు. రెడ్ బుక్ దాని పని అది చేసుకుంటూ పోతుంది. వైకాపా అరాచకాలు చూస్తూ మౌనంగా ఉండేది లేదు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. హామీలన్నీ నెరవేరుస్తున్నాం. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ. నాడు కరవు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారు. మహిళలకు ప్రత్యేకంగా వర్సిటీ ఏర్పాటు చేశారు. రాయల్ సీమను రాయల్‌సీమగా మార్చాం. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి మన సీబీఎన్. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి సాక్షిగా ప్రజాప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది" అని లోకేశ్ అన్నారు.



## వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇచ్చింది

**(మొదటిపేజి తరువాయి)** విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు



రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారు. ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా.. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, దిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లింది" అని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# గ్రామసభ బలపడితేనే దేశం బలపడుతుంది..!!

**ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే..!!**

**రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయం...ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారు**

**ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాంవిశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ సమిష్టి ప్రయత్నాలు ఫలించాయి**

**ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చింది...రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది**

**రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్....**

**కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలి : పవన్ కల్యాణ్**

**గ్రామాల బలోపేతమే దేశాభివృద్ధికి పునాది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గ్రామసభలు, పంచాయతీలకు మరింత అధికారాలు, బాధ్యతలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.**

తిరుపతి: ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు.

**చరిత్రను మార్చగలరు...** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమిష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**సమస్యల పరిష్కారం స్థానికంగానే..** ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ



విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని హెచ్చరించారు.

**జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలి...** తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు.

**గ్రామపంచాయతీలే విశ్వవిద్యాలయాలు...** గ్రామాల్లో రోడ్లు ఎక్కడ వేయాలి? ఎవరికీ ఇళ్లు అవసరం వంటి నిర్ణయాలు కార్యాలయాల్లో కాకుండా ప్రజల మధ్య గ్రామసభల్లో తీసుకోవాలని పవన్ పేర్కొన్నారు. గ్రామసభలు బలపడితే సర్పంచ్‌లు బలపడతారని, అప్పుడు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల కంటే యువత భవిష్యత్తు, పరిశ్రమలు, అభివృద్ధి వంటి పెద్ద అంశాలపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలే అతిపెద్ద విశ్వవిద్యాలయాలని పేర్కొన్న ఆయన, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజకీయ ప్రస్థానం కూడా గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. గత రెండేళ్లలో రాజకీయ స్థిరత్వం సాధించడంతో పాటు గ్రామాల వరకు ప్రజాస్వామ్యాన్ని తీసుకెళ్లామని చెప్పారు.

**వ్యవస్థలను బలోపేతం చేయాలి...** 'స్వర్ణ పంచాయతి' కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీల ఆస్తులను నమోదు చేసి, వాటి ఆదాయ వనరులను పెంచగలిగామని తెలిపారు. భారతదేశ భవిష్యత్తు పార్లమెంట్‌లో కాకుండా గ్రామసభల్లోనే రాయబడుతుందని, ప్రతి గ్రామం బలపడితేనే రాష్ట్రం, దేశం బలపడుతుందని అన్నారు. ప్రజలు కేవలం రాజకీయ పార్టీలను కాకుండా వ్యవస్థలను, వ్యక్తులను కాకుండా సంస్థలను విశ్వసించాలని పవన్ పిలుపునిచ్చారు. అధికారం అనేది పార్టీలను కాపాడటానికి కాదు, వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఉపయోగపడాలని పేర్కొన్నారు. రాబోయే తరాలు గర్వించేలా దేశ నిర్మాణం జరగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక

**రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు.**

**న్యూఢిల్లీ:** రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.



**ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్యసభ ఎంపీలు వీరే...**

**ఆంధ్రప్రదేశ్:** భాష్యం రామకృష్ణ (టీడీపీ), చింతకాయల విజయ్ (టీడీపీ), సాన సతీష్ బాబు (టీడీపీ), లింగమనేని రమేష్ (జనసేన)

**గుజరాత్:** రాజూబాయ్ శుక్లా, మాన్‌సిన్హ్ పర్మార్, ముఖేష్ భాయ్ రథ్వా, జితేంద్ర కంజారియా (ముగ్గురూ బీజేపీ).

**కర్ణాటక:** మల్లికార్జున్ ఖర్గే, మన్సూర్ అలీఖాన్, పవన్ ఖేరా (ముగ్గురూ కాంగ్రెస్), ఎం.నాగరజ (బీజేపీ).

**మధ్యప్రదేశ్:** తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ కేవట్ (ముగ్గురూ బీజేపీ).

**రాజస్థాన్** సతీష్ పూనియా (బీజేపీ), ఆల్కా గుర్జర్ (బీజేపీ), నీ రజ్ డాంగి (కాంగ్రెస్)

**అరుణాచల్ ప్రదేశ్:** తై తగాక్ (బీజేపీ) **మేఘాలయ:** జేమ్ కె సంగ్మా (ఎన్‌పీపీ)

**మణిపూర్:** అధికారిమయూమ్ శారదా దేవి (బీజేపీ)

**తమిళనాడు:** ప్రవీణ్ చక్రవర్తి (కాంగ్రెస్) **మహారాష్ట్ర:** రాజేంద్ర జైన్ (ఎన్‌సీపీ)

**ఒడిశా:** దేబశీష్ సమంతరాయ్ (బీజేపీ)

**ఇక జార్ఖాండ్, మిజోరంపైనే అందరి దృష్టి...** కాగా, ఇప్పుడు అందరి దృష్టి జార్ఖాండ్, మిజోరం రాజ్యసభ ఎన్నికలపైనే ఉంది. జార్ఖాండ్‌లో రెండు రాజ్యసభ సీట్లు ఉండగా, ముగ్గురు పోటీలో ఉన్నారు. జార్ఖాండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నేత బైద్యనాథ్ రామ్, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రణవ్ ఝా, స్వతంత్ర అభ్యర్థి పరిమళ్ నాథ్వాని పోటీ చేస్తున్నారు. జార్ఖాండ్‌లో ఇండియా కూటమికి 56 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఒక్కో సీటు గెలుపొందడానికి 28 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం కావాలి. ఎన్డీయేకు 24 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. జేఎల్‌కేఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా ఉన్న నాథ్వాని గెలవాలంటే క్రాస్ ఓటింగ్ జరగాలి. మరోవైపు, మిజోరంలో ఒక రాజ్యసభ సీటు ఉండగా, జడ్‌పీఎం ప్రతినిధి కె.లామ్‌ట్‌లాంగ్ కిమా, ఎంఎన్‌ఎఫ్ నేత జోథాన్‌సంగి హ్మార్ ఎన్నికల బరిలో ఉన్నారు. 40 మంది సభ్యుల మిజోరం అసెంబ్లీలో జడ్‌పీఎంకు 27 మంది, ఎంఎన్‌ఎఫ్‌కు 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి ఇద్దరు, కాంగ్రెస్‌కు ఒక ఎమ్మెల్యే ఉన్నారు.

## 'ఉత్తమ వైద్యం అందిస్తాం'.. చిన్నారి ఆర్యాంశ్‌కు సీఎం రేవంత్ అండ

**(మొదటిపేజి తరువాయి)** చేస్తాం. సీఎంఆర్‌ఎఫ్ అధికారులు.. ఆ చిన్నారి తల్లిదండ్రులను సంప్రదిస్తారు. ఆర్యాంశ్ పూర్తిగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని ఎక్స్‌లో రేవంత్ పోస్ట్ చేశారు. సీఎం ఆదేశాలతో సీఎంఆర్‌ఎఫ్ అధికారులు తక్షణమే చిన్నారి ఆర్యాంశ్ తల్లిదండ్రులను సంప్రదించనున్నారు.

## రాబోయే మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచం

**: మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అమరావతి :** గొడ్డలి ప్రభుత్వం విధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు నాయకత్వంలో రెండేళ్లలో గాడిన పెట్టామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జగన్ అమలు చేసిన ట్రూ అప్ విధానాన్ని ట్రూ డౌన్ చేసి చరిత్ర సృష్టించామన్నారు. గత రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని చెప్పారు. వచ్చే మూడేళ్లలో కూడా విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ధైర్యంగా చెబుతున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించి 13 పైసలు ట్రూ డౌన్ దిశగా చేసిన ఏకైక ప్రభుత్వం తమది అని మంత్రి చెప్పుకొచ్చారు. పీఎం సూర్యఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి బయట నుంచి కొనుగోళ్లను గణనీయంగా తగ్గించామని తెలిపారు. సంప్రదాయేతర ఇంధనం 160 జిగావాట్ లక్ష్యంగా అడుగు వేస్తున్నామన్నారు. ఆర్డీఎస్‌ఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోందన్నారు. ట్రాన్స్మిషన్ నష్టాలు, ఇబ్బందులు తగ్గించేందుకు పెద్ద ఎత్తున సబ్ స్టేషన్లు, ట్రాన్స్మిషన్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.



## నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకిన తండ్రి, ఇద్దరు పిల్లలు

**మారెడ్డి:** ఇద్దరు పిల్లలతో కలిసి తండ్రి.. నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్‌కు చెందిన కృష్ణ (32), కుమారుడు రక్షిత్ (8), కుమార్తె అనన్య (5)తో కలిసి నిజాంసాగర్‌లో దూకారు. బంధువులు ఇచ్చిన సమాచారంతో గాలింపు చేపట్టిన రెస్క్యూ టీమ్.. ముగ్గురి మృతదేహాలను వెలికితీసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



# టిడిపి, వైకాపాలు రాహు కేతువులు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి

**వేంపల్లె జూన్ 12 సూర్య న్యూస్ :** ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టిడిపిలు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించా యని,దొందూ దొందే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు.శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించగా, చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో కైలాసం చూపిస్తూ ఉందని తులసి రెడ్డి అన్నారు. వైకాపా ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, అవినీతి, జుద, మద్య, డ్రగ్, గంజాయి,బూతుల ఆంధ్ర ప్రదేశ్ గా తయారుచేసి ప్రజా వ్యతిరేకతకు గురి అయి అధికారానికి దూరమైందన్నారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తయారయ్యిందన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో మూడు లక్షల 32 వేల కోట్ల రూపాయలు ప్రత్యక్ష అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేయగా, చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల కాలంలో మూడు లక్షల 56వేల 655 కోట్ల రూపాయలు రికార్డు స్థాయిలో అప్పులు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్ గా చేసిందన్నారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, కమర్షియల్ గ్యాస్,నిత్యవసర సరుకుల ధరలు, ఎరువుల ధరలు చంద్రబాబు పాలనలో ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యమని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, రాయలసీమకు,ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు రావాలన్నా, కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మించబడాలన్నా,దుగరాజపట్నం ఓడరేవు పూర్తి కావాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమని తులసి రెడ్డి అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు మళ్ళీ కాంగ్రెస్ ఆలోచనతో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మీగడ అశోక్ రెడ్డి,బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గొడ్డెల్ల ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**తిరుమల జూనియర్ 12 సూర్య న్యూస్:** ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ శుక్రవారం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ ఆహ్వానించగా, అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానం తరం రంగ నాయకులు మండపం వద్ద ఆమెకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఈవో, అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





### ఎంపీ అవినాష్ రెడ్డి పిలుపుతో..

## 20వ వార్డులో వైసీపీ నిరసన

#### ఇరికిరెడ్డి వీరారెడ్డి ఎద్దుల అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా

**పులివెందుల జూన్ 12 సూర్య న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో నిరసన కార్యక్రమం, ధర్నా నిర్వహించారు. కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. 20వ వార్డు వైసీపీ నాయకులు ఇరికిరెడ్డి వీరారెడ్డి, ఎద్దుల అర్జున్ రెడ్డి, ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### వేయి మందితో యోగాసనాలు వేయించిన కలెక్టర్ కృతికా శుక్లా

**నరసరావుపేట జూన్ 12సూర్య న్యూస్:** పట్టణంలోని కాసు కళ్యాణ మండపంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ 'యోగాంధ్ర' కార్యక్రమం ఆరోగ్య స్పృహను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో పాటు, జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ స్వయంగా పాల్గొని యోగాసనాలను ప్రదర్శించారు. వీరితో పాటు పలువురు జిల్లా అధికారులు యోగాభ్యాసం చేశారు. సుమారు 1000 మంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో కలిసి కలెక్టర్ కృతికా శుక్లా యోగా చేయడం విశేషం. ఈ కార్యక్రమం యోగా పట్ల సామాన్య ప్రజల్లో మరింత అవగాహన పెంచే దిశగా సాగింది.యోగాను కేవలం ఒక రోజుకే పరిమితం చేయకుండా, దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికీ వెళ్లి యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని ఆమె సూచించారు. యోగా ప్రాధాన్యతను మరింత విస్తృతం చేసేందుకు ఈ నెల 17న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో వెయ్యి మందితో భారీ స్థాయిలో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ కృతికా శుక్లా ప్రకటించారు.






# ఉరుకుంద దేవస్థానంలో యోగా శిక్షణ కార్యక్రమం

**కౌతాళం/ఉరుకుంద జూన్ 12 సూర్య న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న కామన్ యోగా ప్రోటోకాల్ కార్యక్రమానికి సన్నాహకంగా ఉరుకుందలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామివారి దేవస్థానంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కె.వాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా గురువులు కె.నరేష్, కె. నరేంద్ర, లక్ష్మి యోగాసనాలు, ప్రాణా యామం, ధ్యానం తదితర అంశాలపై శిక్షణ అందించారు.యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొని యోగాభ్యాసం చేశారు.







### ఖచ్చితమైన ఓటర్ల జాబితా కోసమే

## 'సర్' కార్యక్రమం

#### జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే.. సెప్టెంబర్ 22న తుది జాబితా

**తాళ్లపూడి జూన్ 12 సూర్య న్యూస్:** తప్పులులేని ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కొవ్వూరు ఆర్డీవో ఆనందరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, బీఎల్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలుసుకుని వారి వివరాలను ధృవీకరించడం ద్వారా శుద్ధమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి పాక్షికంగా నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, అనంతరం తిరిగి సేకరిస్తారని చెప్పారు.జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు, ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం పరిశీలన పూర్తిచేసి సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని, సరైన సమాచారం ఇవ్వడం ద్వారా ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం చేయాలని ఆర్డీవో ఆనందరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి లక్ష్మీ లావణ్య, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



### తిరుపతి విజయోత్సవ సభకు

## భారీగా తరలిన పసుపు సైన్యం

**కుప్పం (టౌన్) జూన్ 12 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతిలో నిర్వహిస్తున్న విజయోత్సవ బహిరంగ సభకు కుప్పం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించేందుకు ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, పార్టీ నాయకులు తెలిపారు. కుప్పం పట్టణం, మం డలం, నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర పురోగతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ రెండేళ్ల పాలనపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తోందన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో కుప్పం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొంటుండటం విశేషం. సభలో ముఖ్యమంత్రి ప్రసంగంతో పాటు ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం ఉండనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.







### మాదిగ సామాజిక భవనం స్థల వివాదంపై

## ఎమ్మెల్యేను కలసిన మాదిగ సభ్యులు

**తాళ్లపూడి జూన్ 12 సూర్య న్యూస్ :** మండలం లోని పైడిమెట్ట గ్రామంలోని మాదిగ సామాజిక భవన స్థలం ఆక్రమణలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో బుధవారం తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మి లావణ్య విచారణ చేపట్టారు. ఇటు మాదిగ పెద్దలు అటు స్థలాన్ని ఆక్రమించాలని ప్రయత్నం చేస్తున్న వ్యక్తులతో మాట్లాడి నివేదికను కలెక్టర్ కి పంపనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఇదే విషయాన్ని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కి పైడిమెట్ట గ్రామస్తులు వివరించారు. మాదిగ సామాజిక భవనం 2017 లో ఎం పి తోట సీతరామ లక్ష్మి నిధుల తో నిర్మించారని, పైడిమెట్ట మాదిగలకు ఉన్న ఏకైక సామాజిక భవనం, స్థలం ఇదేనని దీనిని అనుకుని పక్కన పొలం కొనుక్కున్న వ్యక్తి అక్రమంగా ఆ స్థలంలో భవనం నిర్మించి ఇప్పుడు దారి వంకతో మాదిగల స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నట్లు ఎం ఎల్ ఏ కి వివరించారు. దీనిపై అయన స్పందిస్తూ అధికారులకు సూచనలు చేశారు. ఈ క్రమంలో పైడిమెట్ట మాదిగ కులస్తులు ఎం ఎల్ ఎ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్లు పంపిణీ

#### డీఎస్పీ మురళి -సీఐ ప్రసాదరావు చేతుల మీదుగా 23 మంది సిబ్బందికి అందజేత

#### వేసవిలో సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యత డీఎస్పీ

**పులివెందుల జూన్ 12 సూర్య న్యూస్:** మండుతున్న ఎండల్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల సంక్షేమం కోసం సమ్మర్ కిట్స్ పంపిణీ కార్యక్రమం పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ 'షెల్కే నచికేత్ విశ్వనాథ్" ఆదేశాల మేరకు, ఏపీ రాష్ట్ర డీజీపీ 'హరీష్ కుమార్ గుప్తా నిర్ణయం ప్రకారం ఈ కిట్లను అందజేశారు.టోపీలు, చలువ కళ్ళద్దాలు, మాస్కులు, ఓఆర్ఎస్, ప్యాకెట్లు, వాటర్ బాటిల్తో కూడిన సమ్మర్ కిట్లను 23 మంది ట్రాఫిక్ సిబ్బందికి పంపిణీ చేశారు. పులివెందుల డీఎస్పీ బుక్కే మురళి చేతుల మీదుగా కిట్లు అందజేస్తూ, ఈ సందర్భంగా డిఎస్పి మురళి మాట్లాడుతూ, వేసవిలో రోజంతా రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ చేయడం కష్టమని తెలిపారు. వడగాల్పులు, తీవ్రమైన ఎండ నుంచి సిబ్బందిని కాపాడేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని చెప్పారు. విధుల్లో ఉన్న సిబ్బంది తరచూ నీరు, ఓఆర్ఎస్, తాగుతూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ట్రాఫిక్ సీఐ జి.ప్రసాదరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





### నిల్వ ఉంచి కుళ్ళిన మాంసాహారం విక్రయిస్తే...

## కఠిన చర్యలు తీసుకుంటాం-హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్

#### మటన్ మార్కెట్లో బయట పడ్డ నిల్వ ఉంచి దుర్వాసనతో కూడిన మాంసం

**తిరుపతి జూన్ 12 సూర్య న్యూస్ :** కుళ్ళిన, నిల్వ ఉంచిన మాంసాహారం, ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ వ్యాపారులను హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చిన మేకలు, పొట్టేలకు సంబంధించిన కాళ్లు, తలకాయలు వంటివి నిల్వ ఉంచి విక్రయిస్తున్నారని ప్రజల పిర్యాదు మేరకు శుక్రవారం ఉదయం 28వ వార్డులోని పెద్ద పీర్ల చావడి లోని మటన్ మార్కెట్ ను పారిశుద్ధ్య సిబ్బంది తో కలసి హెల్త్ ఆఫీసర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన మాంసం ఇక్కడ ఫ్రీజర్లలో నిల్వ ఉంచి పలు హోటళ్లకు, ప్రజలకు విక్రాయిస్తున్నారని పిర్యాదులు అందాయని తెలిపారు. కమిషనర్ శారదా దేవి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం తమ సిబ్బందితో కలసి తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. ఈ తనిఖీ ల్లో అర టన్ను మేర నిల్వ ఉంచిన తలకాయలు, కాళ్ళు వంటి ఇతర బాగాల మాంసం గుర్తించి సీజ్ చేశామని తెలిపారు. ముఖ్యంగా కుళ్ళిపోయిన దశలో దుర్వాసన వస్తున్న మాంసం గుర్తించామని తెలిపారు. ఫ్రీజర్ లో ఉంచి దుర్వాసన వస్తున్న మాంసాన్ని ఇనుప చువ్వలతో లాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పరిసరాలు కూడా అపరిశుభ్రతతో దారుణంగా ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ చట్టం 1955 సెక్షన్ 483,484, 487,492,521, 541, 542, 543,544,545,546 మరియు 622లో అనుసరించి ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. కుళ్ళిన దశలో దుర్వాసన వెదజల్లుతున్న మాంసాన్ని సీజ్ చేశామని తెలిపారు. సీజ్ చేసిన మాంసాన్ని క్రిమిసంహారక మందులతో పిచికారీ చేసి కంపోస్ట్ యార్డు కు తరలించామని తెలిపారు. నిల్వ ఉంచిన కుళ్ళిన మాంసం, ఆహార పదార్థాలు విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీ ల్లో శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మేస్త్రిలు, స్వర్ణ వార్డు కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.





సూర్య



# చౌడేపల్లి లో వాహనాలు తనిఖీ

**చౌడేపల్లి జూన్ 12 సూర్య న్యూస్ :** పట్టణంలోని సిఐ. సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్



డ్రైవింగ్, హెల్మెంట్ లేనివి, రికార్డులు లేని వాహనాలు తనిఖీ నిర్వహించి, అపరాదాలు విధించడమైనది. ఈ సందర్భంగా సిఐ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ద్విచక్రవాహన దారులు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా లైసెన్స్ కల్గిఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఎస్సై చిన్న రెడ్డెప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా.. 20 మంది పాస్టర్లకు

# నిత్యావసర వస్తువుల అందజేత

**ఆత్మకూరు (రూరల్) జూన్ 12సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో దేవుని సేవ చేస్తున్న పాస్టర్లకు అండగా నిలిచే లక్ష్యంతో ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్




ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఫౌండేషన్ కార్యాలయంలో 20 మంది పాస్టర్లకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యనిర్వాహకురాలు పి. శిరీష పాల్గొని పాస్టర్లకు బియ్యం సంచులు, నిత్యావసర వస్తువులు అందజేశారు. గ్రామాల్లో సేవ చేస్తున్న పాస్టర్లు మరియు వారి కుటుంబాలు పెరుగుతున్న ధరల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి సహాయ సహకారాలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఫౌండేషన్ తరఫున ప్రతి సంవత్సరం పేద కుటుంబాలు, వితంతువులు, అనాథ పిల్లలు మరియు గ్రామీణ సంఘాలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సమాజంలో అవసరంలో ఉన్న వారికి ప్రేమతో సేవ చేయడం, దేవుని ప్రేమను కార్యరూపంలో చూపించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన పాస్టర్లు ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్‌కు, దాతలకు మరియు ప్రార్థనా భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ సేవకులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.

## గొల్లనపల్లిలో అధ్వాన్నంగా మారిన

# పాత రామాలయం రోడ్డు

### డ్రైనేజీ సమస్యతో పాదచారులు, వాహనదారుల తీవ్ర ఇబ్బందులు

**గన్నవరం జూన్ 12 సూర్య న్యూస్ :** నియోజకవర్గం పరిధిలోని గొల్లనపల్లి గ్రామంలో ఉన్న పాత రామాలయం రోడ్డు నివాసితులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు పూర్తిగా పల్లంగా మారడం వల్ల, గత రాత్రి కురిసిన వర్షానికి రోడ్డుపై భారీగా నీరు చేరి చెరువును తలపిస్తోంది. ఈ విషయమై స్థానిక నివాసి వెంగళ శివయ్య మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా కేవలం కచ్చా డ్రైనేజీ (మట్టి కాలువలు) మాత్రమే ఉండటం వల్ల, డ్రైనేజీ నీరంతా రోడ్డుపైకి ప్రవహిస్తోందని ఆరోపించారు. రోడ్డుపై నిలిచిన నీరు బయటకు పోవడానికి పసుపులేటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి రోడ్డుకు అడ్డంగా గాడి (కాలువ) తవ్వడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని పేర్కొన్నారు. ఈ గాడి కారణంగా బైకులు, కార్లు వంటి వాహనాలు వెళ్లడానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రయాణించే వారు ఎక్కడ ప్రమాదానికి గురవుతారోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సదరు నాలుగు గజాల రోడ్డును తగిన విధంగా విడగొట్టి (వెడల్పు చేసి), శాశ్వత పరిష్కారంగా ఇరువైపులా పక్కా డ్రైనేజీని నిర్మించాలి. అధ్వాన్నంగా మారిన రహదారిని వెంటనే బాగు చేసి, ప్రమాదాలు జరగకుండా చూడాలని వెంగళ శివయ్య సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## సీతానగరం ఎస్ఐ గా ఎల్. శ్రీనివాస్ నాయక్

# బాధ్యతల స్వీకరణ

### ప్రజలకు మెరుగైన పోలీసు సేవలే లక్ష్యం

### శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం: నూతన ఎస్ఐ

**తూర్పుగోదావరి /సీతానగరం జూన్ 12సూర్య న్యూస్:** అనపర్తి పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఎల్. శ్రీనివాస్ నాయక్ సీతానగరం పోలీస్ స్టేషన్‌కు



బదిలీపై వచ్చి శుక్రవారం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ చట్టం, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారం, మహిళల భద్రత, యువతలో అవగాహన కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించే దిశగా చర్యలు చేపడతామని, ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద ఘటనలు, అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏవైనా సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని అన్నారు. సీతానగరం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని నూతన ఎస్ఐ స్పష్టం చేశారు.

## అగ్రగామి సేవలతో కాకినాడ జిల్లా...

# రెడ్ క్రాస్‌కు జాతీయ గుర్తింపు... కలెక్టర్

**కాకినాడ బ్యూరో జూన్ 12 సూర్య న్యూస్ :** బ్లడ్ బ్యాంకు, తలస్సేమియా సేవా కేంద్రం,ఐ బ్యాంకు, విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలు, వృద్ధాశ్రమాలు వంటి విభిన్న సేవలతో మన జిల్లా రెడ్ క్రాస్ రాష్ట్రము లోనే కాక జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వ కారణమని కలెక్టర్ హర్షం వ్యక్తం చేసారు .ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భముగా శుక్రవారం మొదటిసారి రెడ్ క్రాస్ కు విచ్చేసిన రెడ్ క్రాస్ అధ్యక్షులు,జిల్లా కలెక్టర్ ఎం ఎన్.హరింధర ప్రసాద్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూనాంట్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి రెడ్ క్రాస్ జనహిత జనరిక్ మందుల షాపు, ఆసుపత్రి, రక్త నిధి కేంద్రం,ఐ బ్యాంకు మరియు ఇతర సేవా విభాగాలను సందర్శించి ప్రశంసించారు అనంతరం తలసేమియా వ్యాధిగ్రస్తులకు "పండ్ల బుట్టలు" అందచేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సేవా విభాగాల ద్వారా సమాజానికి నిరంతరాయంగా సేవలను అందిస్తున్నటు వంటి చైర్మన్ వైడి. రామా రావు మరియు బృందాన్ని అభినందించారు . తలసేమియా కేంద్రం ద్వారా సేవలను పొందుతున్న చిన్నారుల తల్లితండ్రులు తో మాట్లాడిన కలెక్టర్ వారు రెడ్




క్రాస్ సేవల పట్ల వ్యక్తం చేసిన సంతృప్తి చాలా ఆనందాన్ని కలిగించిందని తెలియచేసారు .అంతేకాక రెడ్ క్రాస్ రక్త నిధి ద్వారా నిరంతరాయంగా ప్రజలకు సేవలను అందించడానికి రక్త దాన కార్యక్రమాలకి మద్దతు ఇస్తున్న విద్యా సంస్థలకు, పరిశ్రమలకు మరియు వాలంటీర్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియ చేసి వీటికి నిర్విరామంగా కృషి చేస్తున్న చైర్మన్ రామారావు ను కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భముగా రామారావు మాట్లాడుతూ తలస్సేమియా వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సేవా కేంద్రం ద్వారాను కరోనా కష్టకాలంలోను మరియు ఆపదలో ఉన్న వారికి సేవలను అందచేయడంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఎల్లప్పుడూ ముందుందని ఎప్పటికప్పుడు ఈ సేవలను మరింత మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామని, సహకరిస్తున్న రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియ చేసారు గత సంవత్సరంలో రక్త దాన కార్యక్రమాలకు మద్దతు చేసిన ఆదిత్య, ప్రగతి,పీఆర్ కాలేజి, కోరమాండల్, కాకినాడ సీ పోర్ట్ ప్రతినిధులకు, అత్యధిక రక్త దానాలు కావించిన వి ఆర్ ఎన్ బి ప్రసాద్,స్వరూప్, శ్రీనివాస్,రవి కుమార్, తొగరు మూర్తి తదితరులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డా .చలమయ్య, సెట్రాజ్ సీఈవో కెవిస్వీ కాశీ విశ్వేశ్వర రావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా.నల్లమిల్లి. సుగుణ, కోశాధికారి ప్రసాద్ బాబు, కార్యదర్శి కే.శివ కుమార్, కార్యవర్గ సభ్యులు చంద్ర శేఖర్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## కోటూరు పాఠశాలలో వెల్లివిరిసిన పండగ వాతావరణం

# పాఠ్యపుస్తకాలు పంపిణీ

**చౌడేపల్లి జూన్ 12 సూర్య న్యూస్ :** మండలంలోని పెద్దకొండామర్రి గ్రామపంచాయతీ,



కోటూరు లోగల మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల నందు మనబడి- మన పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రమౌళి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి ఉపాధ్యాయులు శివకుమార్,బాబు రమేష్, రమణ, భాగ్యలక్ష్మి, షాహినా,తేజస్విని,రమణ మ్మ ,ఉషా మొదలైన వారు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు...

# వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ

**నిడదవోలు జూన్ 12 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ






నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఐ లవ్ యూ నిడదవోలు సెంటర్, కాపుల వీధి, నంగాలమ్మ గుడి, గొల్లల వీధి, పాటిమీద ప్రాంతాల మీదుగా తిరిగి పార్టీ కార్యాలయానికి చేరుకుంది. పార్టీ జెండాలతో కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ. 1,500 అందిస్తామన్న మహాశక్తి పథకం అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఏడాదికి మూడు చొప్పున ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామని చెప్పి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. అవ్వాతాతల కొత్త పెన్షన్లు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, మహిళలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం ప్రజలను నిరాశపరిచిందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి సామాన్య ప్రజలపై భారం పడిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాల అమలులో కూడా లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నిడదవోలు--కొవ్వూరు పరిశీలకులు గిరిజాల బాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ (జోన్-2) బూరుగుపల్లి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి సత్తిబాబు, మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జడ్పీటీసీ నందిగం భాస్కరరామయ్య, గండేపల్లి రామకృష్ణ, ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, పాలాటి శరత్, దుర్గారావు, యలగన పోలయ్య, యలగడ బాలరాజు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన..

# మండల సర్వసభ్య సమావేశం

**సీతారామపురం జూన్ 12 సూర్య న్యూస్ :** మండల అధ్యక్షురాలు చింతం రెడ్డి పద్మావతి అధ్యక్షతన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య



సమావేశం ప్రశాంతంగా ముగిసింది. పలు అంశాలపై అధికారులు చేపట్టిన కార్యక్రమాల గురించి సమావేశంలో వివరించారు. వేసవిలో ప్రజలకు తాగు నీరు కొరత లేకుండా చూడాలని, ప్రతి కూలికి ఉపాధి పని కల్పించాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీడీవో శివ ప్రసాద్ రావు, ఎంఈఓ మస్తాన్ వలి , ఎంపీటీసీ లు తమ్మిసెట్టి వెంకటసుబ్బమ్మ,చప్పిడి వెంకటమ్మ, ఏపీవో శ్యామలాదేవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హనీ నిస్సి, పలువురు మాజీ సర్పంచులు,నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## లిబర్టీ హోమ్ నందు...

# న్యాయ విజ్ఞాన సదస్సు

**చింతలపూడి జూన్ 12 సూర్య న్యూస్:** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవము సందర్భంగా లిబర్టీ హోమ్ నందు మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన



సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం న్యాయ సేవ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జ్ ఏబీ అప్పారావు మాట్లాడుతూ చిన్న వయసులోనే సరైన వసతులతో కూడిన విద్యను అందించి బాల కార్మిక వ్యవస్థ నుంచి బాలలను రక్షించాలని చదువుకునే వయసులో సంపాదన కోసం పిల్లలను పనులకి పంపకూడదని చట్టం తెలుపుతుందని,ప్రజలలో అవగాహన కల్పించేందుకు 2002లో ఐక్యరాజ్యసమితి బాల కార్మిక వ్యతిరేక చట్టం చేసిందన్నారు. బాల కార్మికులను గుర్తించి వారికి వసతి విద్యా మంచి భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వము సామాజిక సేవా సంస్థలు దృష్టి సారించాయి. అన్ని వర్గాల బాలలు తప్పకుండా చదువుకునేలా ఉచిత విద్యను ప్రోత్సహి స్తున్నట్లు తెలిపారు. లిబర్టీ హాస్టల్ పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు పట్నాల శ్రీనివాస్, టి. నిర్మల,పి ఎల్ వి అక్బర్ ఆలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

### నిరసన ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

**నరసరావుపేట జూన్ 12 సూర్య న్యూస్:** పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలను మోసం చేసిందని నిరసిస్తూ గుంటూరు రోడ్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీఆఫీస్ వద్దనుండి స్టేషన్ రోడ్ ఆర్డీవో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని, రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వైఎస్సార్‌సీపీ






ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నరసరావుపేట పట్టణంలో జరిగిన ఈ నిరసన అనంతరం ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## డాక్టర్ గురురాజును కలిసిన వాల్మీకి...

# కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ జూన్ 12 సూర్య న్యూస్:** విజయవాడలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గురురాజును రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మరియు మాజీ




ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవనకొండ మండలం మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవల అవసరంపై వారు చర్చించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలని డాక్టర్ గురురాజును కోరినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ గురురాజుకు శాలువాతో సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగినట్లు వారు పేర్కొన్నారు.

## కాకాణి ఆధ్వర్యంలో చంద్రబాబు 'వెన్నుపోటు' పాలనపై

# వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ

**నెల్లూరు జూన్ 12 సూర్య న్యూస్:** జిల్లాలోని ముత్తుకూరు మండల కేంద్రంలో చంద్రబాబు రెండేళ్ల కూటమి ప్రభుత్వ 'వెన్నుపోటు' పాలనకు నిరసనగా మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, సర్వేపల్లి పరిశీలకులు వీరి చలపతి, మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డిలతో పాటు వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులు, రైతులు, శ్రేణులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అవకతవకలపై నిరసనగా నోటిఫికేషన్ ప్రతులను తగులబెట్టిన కాకాణి, బహిరంగ సభలో చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సులు, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం వంటి ఎన్నికల వాగ్దానాలన్నింటినీ చంద్రబాబు పూర్తిగా విస్మరించారని, అన్నదాత సుఖీభవ పథకంలో కోతలు విధిస్తూ రైతులకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. 20 లక్షల ఉద్యోగాల పేరిట యువతను వంచించడమే కాకుండా, తన పుట్టినరోజున డీఎస్సీ పోస్టులను అమ్ముకుని చంద్రబాబు నిరుద్యోగులను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత, యాప్ తిప్పలతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, గత జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో రైతు భరోసా కేంద్రాలు , ఈ-క్రాప్, మరియు పీఎం ఏ పి పి యాప్ ద్వారా లభించిన స్వర్ణయుగం నేడు కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న జరిగిన డీఆర్సీ సమావేశంలో ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రభుత్వ ఆస్తులకు తమ కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడంపైనే కూటమి నాయకులు చర్చించారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేయడమే పనిగా పెట్టుకుందని, వీరికి సహకరిస్తున్న అధికారులకు రాబోయే రోజుల్లో తమ ప్రభుత్వం రాగానే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిస్తూ, పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుంటామని కాకాణి స్పష్టం చేశారు. మండుటని సైతం లెక్కచేయక కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కార్యకర్తలకు అభిమానులకు వైఎస్ఆర్సిపి నేతలకు యువతకు అన్ని విభాగాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.








## శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ...

# ఎంతో అవసరం: సీఐ.తిరుపతిరావు

### డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పోలీసు సిబ్బందితో యోగాసనాలు

**జగ్గంపేట జూన్ 12 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్డిపిఓ ఏబిజి తిలక్ పర్యవేక్షణలో జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జగ్గంపేటలో యోగ కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట డిగ్రీ కళాశాల కాపు కళ్యాణ మండపం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావు, గండేపల్లి ఎస్సై యువి. శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్‌తో పాటు సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా సీఐ బి. తిరుపతిరావు మాట్లాడుతూ, యోగ అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును అందించే అమూల్యమైన జీవన విధానమని అన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు యోగ అత్యంత ప్రభావవంతమైన మార్గమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా శరీర దృఢత్వం,వశ్యత పెరుగుతాయని, కండరాలకు బలం చేకూరుతుందని తెలిపారు. అలాగే రోగనిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందని వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ సాధన ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి అని సీఐ. తిరుపతిరావు అన్నారు.

## ఒకే కార్యక్రమం.. రెండు వేదికలు..

# గుంతకల్లు వైసీపీలో వర్గపోరు బహిర్గతం..!

### నైరుతి రెడ్డి - చిన్నబాబు వర్గాల బలప్రదర్శన....కూటమిపై పోరాటం కంటే అంతర్గత ఆధిపత్యమే హైలైట్

### వైసీపీ ఐక్యతపై ప్రశ్నలు లేవనెత్తిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం

**గుంతకల్లు జూన్ 12 సూర్య న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా కొనసాగుతున్న వర్గ విభేదాలు మరోసారి బహిరంగంగా బయటపడ్డాయి. పార్టీ అధిష్ఠానం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం గుంతకల్లులో ఐక్యతకు బదులుగా వర్గ రాజకీయాలకు వేదికగా మారింది. పార్టీ కార్యక్రమాన్ని ఉమ్మడిగా నిర్వహించాల్సిన పరిస్థితుల్లో జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి వర్గం ఒకవైపు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నగాది లింగేశ్వరబాబు (చిన్నబాబు) వర్గం మరోవైపు వేర్వేరుగా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఒకే పార్టీకి చెందిన నాయకులు ఒకే కార్యక్రమాన్ని రెండు వేదికలపై నిర్వహించడం కార్యకర్తలను సైతం అయోమయానికి గురిచేసింది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన కార్యక్రమం చివరకు వర్గాల బలప్రదర్శనగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు వర్గాలు తమ అనుచరులను భారీ సంఖ్యలో సమీకరించేందుకు పోటీ పడగా, కార్యకర్తలు కూడా రెండు వర్గాలుగా విడిపోయి కనిపించడం పార్టీ అంతర్గత పరిస్థితులకు అద్దం పట్టింది. గత కొంతకాలంగా గుంతకల్లు వైసీపీలో నాయకుల మధ్య సమన్వయం లోపిస్తోందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తాజా పరిణామాలు ఆ వాదనలకు మరింత బలం చేకూర్చాయి. అధికారంలో ఉన్నప్పటి నుంచే కొనసాగుతున్న ఆధిపత్య పోరు, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగుతుండటం గమనార్హం. పార్టీని బలోపేతం చేయాల్సిన నాయకులు పరస్పర విభేదాలతో ముందుకు సాగడం వల్ల క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో నిరాశ పెరుగుతోందని సమాచారం. స్పష్టమైన దిశానిర్దేశం లేకపోవడం, నాయకుల మధ్య సమన్వయం కొరవడటం పార్టీ కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్నట్లు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించేందుకు నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం గుంతకల్లులో మాత్రం వైసీపీ అంతర్గత వర్గపోరుకు వేదికగా మారింది. ఈ పరిణామాలు పార్టీ ఐక్యతపై ప్రశ్నలు లేవనెత్తగా వర్గ విభేదాలను అధిష్ఠానం త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు.






# నేడు అభయ్ రామ్ జన్మదిన వేడుకలు

**కర్నూలు జూన్ 12 సూర్య న్యూస్:** కర్నూలు నగరంలో ప్రవళిక లింగస్వామి దంపతుల ప్రథమ పుత్రుడు వనమాల అభయ్ రామ్ నాల్గవ సంవత్సరం జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుగును అని మనం పత్రిక విలేఖరి సుబ్బన్న ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు అభయ్ రాము ను ఆశీర్వాదకరంగా దేవుడు కాపాడి నాలుగవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ వేడుకలు కర్నూల్ పాత్రికేయులు ఆర్ రామకృష్ణ, కే రాఘవేంద్ర గౌడ్ శ్రీనివాసులు నరసింహ తదితర పాత్రికేయులు పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచబడునని తెలిపారు.




# మురుగునీటి సమస్యకు పరిష్కారం ఏదీ..!

### శాశ్వత పరిష్కారం కోరుతున్న గ్రామస్థులు

**వరదయ్యపాలెం జూన్ 12 సూర్య న్యూస్:** మండలంలోని కదూరు గ్రామంలోని హరిజనవాడలో గత చాలా ఏళ్లుగా స్థానికుల ను కలవర పెడుతున్న మురుగునీటి పారుదల సమస్య ప్రస్తుతం తీవ్రరూపం దాల్చింది. సరైన డ్రైనేజీ వ్యవ స్థ లేకపోవడంతో మురుగు నీరు రహదారులపైకి చేరి ప్రజలకు తీవ్రఇబ్బందులు కలిగిస్తోంది. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడటమే కాకుండా, భరించలేని దుర్వాసన మరియు దోమల వ్యాప్తి పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యతీవ్రతను గుర్తించిన పంచాయతీ అధికా రులు తాత్కాలిక చర్యగా జేసీబీ సహాయంతో కాలువ తవ్వించి మురుగునీరు వెళ్లే లా ఏర్పాట్లు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పనులను గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, వర్షాకాలం మరియు ఇతర సందర్భాల్లో ఈ సమస్య తరచూ పునరావృతమవుతోంది. ప్రతి సారి తాత్కాలిక చర్యలకే పరిమితమవుతున్న అధికారులు, శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ పనులను తాజా మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాసులు, ఎంపీటీసీ కుమారుడు సుబ్రహ్మణ్యం తదితరులు పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన అత్యవసరమని, హరిజనవాడలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# ఆత్రేయపురం లో కిసాన్ గోష్టి కార్యక్రమం

**కోనసీమ/ఆత్రేయపురం జూన్ 12 సూర్య న్యూస్:** ఆత్రేయపురం లో ఆత్మ వ్యవసాయ శాఖ సంయుక్తంగా కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎ పి ఎ ఐ ఎం స్ ద్వారా యూరియా డి ఎ పి పంపిణి పై మండల వ్యవసాయ అధికారి జె వి పట్టాభి రామయ్య అవగాహనా కల్పించారు. సమగ్ర ఎరువులు వాడకం, పచ్చి రొట్ట ఎరువులు, నానో జీవన ఎరువులు వాడకం, వాటి ఉపయోగాల గురించి జిల్లా వనరుల కేంద్రం ఎ ఓ మనోహర్ కృష్ణ వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆత్మ డైరెక్టర్ కుదప కృష్ణమూర్తి, వాడపల్లి వెంకటేశ్వరస్వామి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సెంట్రల్ డెల్టా నీటి సంఘశీ ఉపాధ్యక్షులుకరుటూరినరసింహారావు,తహసీల్దార్ ఆర్ డి రామచంద్ర మూర్తి,వెలిచేరు సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ,వద్దిపర్రు సొసైటీ అధ్యక్షులు ముళ్ళపూడి కిషోర్,లొల్ల సొసైటీ అధ్యక్షులు మెడిద సత్తిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సొసైటీ సి ఈ ఒ లు,రైతులు పాల్గొన్నారు




## వినూత్న రీతిలో మనబడి...

# మన పండుగ కార్యక్రమం

**కోనసీమ /ఆత్రేయపురం జూన్ 12 సూర్య న్యూస్:** ర్యాలి ప్రధాన ఫౌండేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ మనబడి మన పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు పాఠశాల ప్రారంభోత్స వం సందర్భంగా మనబడి మన పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం ఏడు గంటల నుండి చిన్నారుల ఇంటికి వెళ్లి వారికి తాను తయారుచేసిన మనబడి మన పండుగ కిరీటాన్ని ధరింపజేసి ఓపెన్ కారులో విద్యార్థులను గ్రామంలో తిప్పి అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ ఊరంతా ఊరేగి పాఠశాలకు చేరుకున్నామన్నారు. ఈ కార్యక్రమం చూసిన చిన్నారుల వారి తల్లిదండ్రుల సంతోషం వ్యక్తపరిచారున్నారు. గత వేసవి సెలవుల్లో బడిబాట కార్యక్రమంలో తన సంతకాన్ని నియోజకవర్గంలో ప్రచార రథంగా చేసి గ్రామ గ్రామాన తిరిగి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేశారు. బడిబాట కార్యక్రమం వల్ల తన పాఠశాలలో ఒకటో తరగతిలో 8మంది కాన్వెంట్ నుంచి వచ్చి చేరారని శ్యామ్ తెలిపారు.




# కూటమి సర్కార్‌కు 'వెన్నుపోటు' సెగ

### హామీలు ఏవీ.. జవాబు చెప్పేదెప్పుడు

**రైల్వేకోడూరు జూన్ 12 సూర్య న్యూస్:** ఎన్నికల వేళ ఇచ్చిన అంబరమంత హామీలను గద్దెనెక్కిన తర్వాత అటకెక్కించడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో "చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం హోరె త్తింది. ఈ సందర్భంగా కోడూరు రైల్వే స్టేషన్ నుంచి వైఎస్సా ర్ విగ్రహం మీదుగా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నిప్పులు చెరిగారు. అనంతరం బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లు, ఎన్నికల మేనిఫెస్టో ప్రతులు, సూపర్ సిక్స్ హామీల పత్రాలను రోడ్డుపైనే చించి తగులబెట్టి తమ నిరసన గళాన్ని విప్పారు.

**కూటమి సర్కార్‌ను నిలదీసిన కోరముట్ల శ్రీనివాసులు...** ఈ నిరసన పోరాటంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని, కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రస్థాయిలో ఎండగట్టారు. అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా.. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఒక్కటంటే ఒక్క ప్రధాన హామీని కూడా నెరవేర్చని ఈ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత ఎక్కడుందని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఏమైంది? ప్రతి ఇంటికీ ఇస్తామన్న ఆడబిడ్డ నిధి ఎటుపోయింది? మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న వాగ్దానం ఏ తీరాలకు చేరింది? అని ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు సంధించారు. ?చెప్పిన ప్రతి మాటను అమలు చేసి చూపించిన ఘనత, చిత్తశుద్ధి కేవలం జగనన్నకు మాత్రమే సాధ్యమని, చంద్రబాబు పాలన అంతా వంచనతోనే సాగుతోందని దుయ్యబట్టారు. ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ, తాజాగా చేపట్టిన డీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి, అర్హులను పక్కనబెట్టి అక్రమంగా ఉద్యోగాలు కట్టబెట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ?ఈ భారీ నిరసన ప్రజా రణక్షేత్రంలో చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఓబులవారిపల్లె మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్, సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, మలిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నందా బాల, జడ్పీటీసీ రత్నమ్మ, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, వైయస్సార్ టి యు సి నియోజకవర్గ ప్రెసిడెంట్ సింగనమల రామచంద్రారెడ్డి ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి లింగం లక్ష్మీకర్, స్టేట్ జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీనుతో పాటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున తరలివచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కోడూరును కంపింపజేశారు.




సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 13 జూన్, 2026

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

### జగ్గంపేటలో వైసీపీ భారీ నిరసన ర్యాలీ

**జగ్గంపేట జూన్ 12సూర్య న్యూస్:** టౌన్‌లో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు వెన్నుపోటుకు






రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యుడు తోట నరసింహం, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ ఆధ్వర్యంలో జగ్గంపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డులో ఉన్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకుడు నెక్కంటి సాయి ప్రసాద్‌తో పాటు నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి

**తిరుపతి జూన్ 12 సూర్య న్యూస్ :** మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించగలమని నగరపాలక సంస్థ కమిషనర్






(ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని గోపాల్ రాజు కాలనీ, ఆర్. సి రోడ్డు, ప్రకాశం పార్క్ పక్కన గల సప్తగిరి నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కాలువలు, చెత్త కుప్పలు, తదితర వాటిని శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా అవగాహన పెంచుకుని మన ఇంటితో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కువ భాగం వ్యర్థాలను ఇంట్లోనే ఉంచుకుని కాలువల్లో, రోడ్డు పక్కన పడేస్తున్నారని తెలిపారు. దీని వలన నగర శుభ్రతకు ఆటంకంగా మారుతోందని తెలిపారు. ప్రజలందరూ తడి, పొడి చెత్త వేరు చేసి ఏ రోజుకారోజు మీ వీధిలోకి వచ్చే మా సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజలందరూ భాగస్వాములై నగర స్వచ్ఛత కు, శుభ్రతకు సహకరించాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ. లు మహేష్, ప్రసాద్, మధు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూతనివ్వాలి..

### నేతన్నల సమస్యల పరిష్కారానికి ధర్నా

**కడప జూన్ 12 సూర్య న్యూస్:** చేనేత కళాకారులకు స్థిరమైన జీవనాధారం కల్పించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన నేతన్నలకు సక్రమంగా అందించాలని పద్మశాలి



సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరాం డిమాండ్ చేశారు. శుక్రవారం కడప నగరంలోని పద్మశాలి సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం చేనేతేనని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కళాకారుల శ్రమకు తగిన గౌరవం, ప్రతిఫలం లభించకపోవడంతో అనేక మంది ఇతర వృత్తుల వైపు మళ్లి ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. నేతన్నల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కూడా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో చేరడం లేదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం, అలాగే ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న కడప కొత్త కలెక్టరేట్ వద్ద పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని చేనేత కళాకారులు, నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు జింక జయలక్ష్మి, కడప పార్లమెంట్ అధ్యక్షురాలు కాలువ ధనలక్ష్మి, కమలాపురం నియోజకవర్గ అధ్యక్షులు నూకల చిన్న కుళాయప్ప, సోమల రాజా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యకు తక్షణ పరిష్కారం

### ప్రజల చెంతనే తెలుగుదేశం ప్రభుత్వం

### తెదేపా రాష్ట్ర టి యన్ టి యూ సి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్

**విజయవాడ జూన్ 12 సూర్య న్యూస్:** నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా 64వ డివిజన్ కండ్రిక కాలనీ నందు మురుగు కాలువలు నిండి, స్థానికుల ఇళ్లలోకి నీరు చేరి



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, బొండా ఉమామహేశ్వర రావు దృష్టికి తీసుకెళ్లగా. వారు తక్షణమే స్పందించారు. ?ఎమ్మెల్యే ఎంపీ ఆదేశాల మేరకు రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ వెంటనే కండ్రిక కాలనీలో పర్యటించి, శానిటరీ సిబ్బందితో స్వయంగా మురుగు కాలువల పూడికతీత పనులను చేయించారు. డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి స్థానికులకు ఉపశమనం కలిగించారు అనంతరం పరుచూరి మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో ఎల్లప్పుడూ ముందుండే మన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు కి, కండ్రిక కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు-కూటమి ప్రభుత్వ మోసాలపై నిరసన :చిర్ల జగ్గిరెడ్డి

### పేద ప్రజలకు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేస్తుంది కూటమి ప్రభుత్వం చిర్ల జగ్గరెడ్డి ఫైర్

**కోనసీమ/రావులపాలెం జూన్ 12 సూర్య న్యూస్:**








పేద ప్రజలకు హామీలు ఇచ్చి మాట నిలబెట్టలేని కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయి వెన్నుపోటు ప్రభుత్వం గా నిలిచిందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం రావులపాలెంలో ఉదయం 8:30 గంటలకు రావులపాలెం డిగ్రీ కళాశాల గ్రౌండ్ నుండి రావులపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం పాలన వైఫల్యాలను చూపుతూ , ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరిత మాటలతో కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తయిందని ఎప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తారో చెప్పాలంటూ నిరసన చేపట్టడం జరిగిందని చిర్ల జగ్గిరెడ్డి ఆయన అన్నారు. కొత్తపేట వైయస్సార్ పార్టీ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. మెగా డీఎస్సీ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతుకు పెట్టుబడి సాయం, 50 ఏళ్లకే పెన్షన్ వంటి కీలక హామీలు నేటికీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మద్యం విధానం, గ్యాస్, వంటనూనె, పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇసుక, మట్టి సమస్యలతో నిర్మాణ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికే "వెన్నుపోటుకు రెండేళు " కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిట్రగుంట రైల్వేకు న్యాయం చేయండి

### రైల్వే అభివృద్ధి కమిటీ నేత షేక్ నూరుద్దీన్ వినతి

**కావలి జూన్ 12 సూర్య న్యూస్:** దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మొదటిసారిగా బిట్రగుంట పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం





పలికారు ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ మరియు ఆరోగ్యరాజ్, బత్తుల రవిచంద్ర, వేణుగోపాల్ రాజారత్నం, మెతుకు రాజేశ్వరి, జహీర్ శశి కుమార్ తదితరులు కలిసి ఘనంగా పూలమాల, శాలువాలతో బిట్రగుంట లోకో షెడ్ చిత్రపటాన్ని దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ వారికి అందించడం జరిగింది ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ., బిట్రగుంటలో ఇంటర్సిటీ మరియు జన శతాబ్ది తిరుమల ఎక్స్ప్రెస్ లకు స్టాపింగ్ ఇవ్వాలి అని జనరల్ మేనేజర్ వారికి తెలియజేయడం జరిగింది అలాగే బిట్రగుంట్ల ఉన్నటువంటి విశాలమైన రైల్వే స్థలాన్ని ఉపయోగించుకుని రైల్వే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అలాగే రైలు పెట్టెల కోచింగ్ పొజిషన్ ఇండికేటర్స్ ను ఏర్పాటు చేయాలని చెన్నై నుండి నెల్లూరు వరకు అలాగే రేణిగుంట నుండి గూడూరు అలాగే విజయవాడ ఒంగోలు మధ్య తిరిగే మేమురెళ్లను బిట్రగుంట వరకు పొడిగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ బిట్రగుంటకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ మరియు బిట్రగుంట అభివృద్ధి కమిటీ సభ్యులు అహ్మద్ బాషా నవీద్ నవీన్ శశి కుమార్ సాయి ప్రదీప్ రాజారత్నం సుధా బత్తుల రవిచంద్ర బోగిరి ఆమోస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న సింధూర కుంకుమ పూజ

**పెడన జూన్ 12 సూర్య న్యూస్:** ఈ నెల 19వ తేదీ శుక్రవారం స్థానిక రామలక్ష్మి కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద సింధూర కుంకుమ పూజ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నారు. మాతృ శక్తి దుర్గ వాహిని సభ్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణాజిల్లా విశ్వహిందూ పరిషత్, పెడన ప్రఖండ మరియు ఖండ కార్యవర్గాల సభ్యులు కోరారు. ఉదయం 8 గంటలకు రుద్రాక్షర్చన చేయనున్నారు. భక్తులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని హిందూ పరిషత్ ఆలయ కమిటీ సభ్యులు పూజ సామాగ్రి అందిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే భక్తులు ముందుగా 9248524427 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి చౌడమ్మ తల్లి

**పులివెందుల జూన్ 12సూర్య న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన అధిక జ్యేష్ఠ మాసము చివరి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాతసేవ విశేష పంచామృతాభిషేకం, కుంకు మార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము, కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ, శుక్రవారములు, పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి 108 పసుపు కొమ్ముల మాల సమర్పించి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము. కష్టాలలో ఉన్నపుడు అమ్మను స్మరించిన కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము, ప్రతీ పౌర్ణమి రోజున సాయంత్రము ఆలయ ప్రకారిత్సవము అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయుట జరుగుతుందని తెలిపారు. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు.



# మాతమ్మ పొంగల్లు కార్యక్రమంలో పాల్గొన్న అంజూరు

**శ్రీకాళహస్తి జూన్ 12 సూర్య న్యూస్:** పట్టణం లో 4 వార్డ్ నందు దావాలా బాబు వారి కుటుంబం సభ్యులు ఆహ్వానం మేరకు మాతమ్మ పొంగల్లు కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం మాతమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దావాలా వారి కుటుంబ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# గోదావరి లంకల్లో నాటుసారాపై ఎక్సైజ్ ఉక్కుపాదం

### 1200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం..ఐదుగురు అరెస్ట్.. 25 లీటర్ల నాటుసారా స్వాధీనం

### పునరావృత నేరస్థులకు రూ.50 వేల చొప్పున జరిమానా







**తూర్పుగోదావరి /సీతానగరం జూన్ 12సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా మద్యనిషేధ, అబ్కారీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఏనుగుల చైతన్య మురళి ఆదేశాల మేరకు, అసిస్టెంట్ కమిషనర్ ఎం. వినయ్ బాబు, జిల్లా మద్యనిషేధ మరియు అబ్కారీ అధికారి శ్రీలత సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భారీ తనిఖీలు నిర్వహించారు. కోరుకొండ, నిడదవోలు, దేవరపల్లి, ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ రాజమహేంద్రవరం దక్షిణ స్టేషన్, కొవ్వూరు, రంగంపేట ప్రాంతాల ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు సీతానగరం మండలంలోని బిబ్బిల్లంక, ములకల్లంక, కాటవరం, ఇను గంటి వారిపేట, రఘుదేవపురం, సీతానగరం, అచ్చియ్య పాలెం, చీపురుపల్లి గ్రామాలతో పాటు గోదావరి లంక ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు చేసి, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అక్రమంగా సారా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించిన పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. కాటవరం గ్రామానికి చెందిన గుబ్బల అర్జునుడు, నీలం వరలక్ష్మిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే చీపురుపల్లి గ్రామానికి చెందిన జనపాల నాగమణి, తుమ్మల మంగమ్మ, అచ్చియ్యపాలెం గ్రామానికి చెందిన మరో తుమ్మల మంగమ్మతో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మొత్తం 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా సత్ప్రవర్తన బాండ్ల కింద 12 మంది ముద్దాయిలను సీతానగరం తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఇప్పటికే బైండోవర్‌లో ఉన్నప్పటికీ మళ్లీ అక్రమ కార్యకలాపాల్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు రూ. 50 వేల చొప్పున జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాలపై జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కోరుకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. శ్రీనివాస బాలాజీ హెచ్చరించారు. ఈ వెర్షన్ ఈనాడు జిల్లా పేజీ శైలికి దగ్గరగా, నాలుగు ఉపశీర్షికలతో విస్తరించి రూపొందించబడింది.

### చంద్రబాబు పాలనపై వైసీపీ ఆగ్రహం..

## ఆలూరులో భారీ నిరసన ర్యాలీ

**రెండేళ్ల పాలన మోసం, దగా, వెన్నుపోటుతో నిండింది : ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**ఆలూరు(రూరల్)జూన్ 12 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజలను మోసం చేయడం,హామీలను విస్మరించడం, వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమని







ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి విమర్శించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆలూరులో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక చెక్‌పోస్ట్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణమంతా పార్టీ జెండాలు, నినాదాలతో మారుమోగింది. అనంతరం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద జరిగిన సభలో సూపర్–6 హామీలకు సంబంధించిన కరపత్రాలను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు అబ్జర్వర్ రామచంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వైకుంఠం మల్లికార్జున చౌదరి, యువ నాయకులు జూటూరు మారయ్య, బుసినే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెరిగిన ధరలను అదుపు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అబద్ధాలతో అధికారంలో కొనసాగుతున్నారని విమర్శించారు.వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల నిధులు నేరుగా ప్రజల ఖాతాల్లో జమయ్యేవని, ప్రస్తుతం హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

**సూపర్–6 హామీలు ఎక్కడ..?** వైసీపీ సీనియర్ నాయకుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి మాట్లాడుతూ సూపర్–6, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ వంటి హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.

**వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తయ్యాయి:–** ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. నిరుద్యోగులు, మహిళలు, రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని, నియామకాల్లో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ కోరుతామని తెలిపారు.రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, ప్రతి వైసీపీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆలూరులో జరిగిన ఈ నిరసన కార్యక్రమం భారీ జనసంద్రంగా మారగా, నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు 'వెన్నుపోటు'పాలనకు రెండేళ్లు

**పశ్చిమలో వైకాపా భారీ నిరసన ప్రదర్శన**

**వెన్నుపోటుకు చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్-మాజీమంత్రి వెలంపల్లి**

**విజయవాడ జూన్ 12 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వ ప్రజావ్యతి రేక. విధానాలకు, ఎన్నికల హామీల ఉల్లంఘనకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. వెన్నుపోటుకు రెండేళ్లు అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.?ఈ నిరసన ప్రదర్శన నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద అత్యంత భారీ జనసందోహం మధ్య ప్రారంభమైంది.అక్కడి నుండి కోమల విలాస్,రమణయ్య కూలింగ్ షాప్,సౌమరంగచౌక్ మీదుగా సాగుతూ ఐరన్ సెంటర్ వద్దముగిసింది.ప్రదర్శన పొడవునా కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను తక్షణమే అమలు చేయాలంటూ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.?ఈ నిరసన ప్రదర్శనలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమిప్రభుత్వంపై,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరినీ ముంచిన పాలన ఈ రెండేళ్ల కూటమి పాలనలో పసిపిల్లల దగ్గర నుంచి ముసలివాళ్ళ వరకు , రైతులు, ఉద్యోగస్తులు వ్యాపారస్తులు, కార్మికులు ఇలా ఏ ఒక్కరినీ వదలకుండా ప్రతి ఒక్కరినీ చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.ఈ రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి చంద్రబాబు నాయుడే బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు.

**మహిళలకు తీవ్ర అన్యాయం:–** 'నారీ శక్తి','స్త్రీ శక్తి' అంటూ ఊదరగొట్టి,18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు ఉన్న ప్రతి మహిళకు నెలకు ?1500 (ఏడాదికి ?15,000) ఇస్తామని చెప్పి నేటికీ మహిళలను ఘోరంగా మోసం చేశారనిఆగ్రహం వ్యక్తం చేశారు. యువత, పేద వర్గాలకు మొండిచేయి: చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.అలాగే 50 ఏళ్లు దాటిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ మహిళలందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ప్రజల్లో వెల్లువెత్తిన వ్యతిరేకత తాము ఉదయం 8 గంటలకే పిలుపునిస్తే,వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి రావడం చూస్తుంటేనే ఈ రెండేళ్ల చంద్రబాబు పాలనపై ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో స్పష్టమవుతోందని వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.?కూటమి ప్రభుత్వం తన మోసపూరిత వైఖరిని వీడి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాపక్షాన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పుణ్యశీల, రేపాల శ్రీనివాసరావు, కుప్పం ప్రసాద్,గుబ్బా చంద్రశేఖర్,కర్నాటి రాంబాబు, మండేపూడి చటర్జీ, మనోజ్ కొఠారి,బంక విజయ,గురుమాహంతు మహేష్,తుపాకుల గురుమూర్తి, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు మాజీ డైరెక్టర్లు,మాజీ కార్పొరేటర్లు,పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ దందా కలకలం..!

**హక్కులు లేకుండానే స్థలం అమ్మకానికి యత్నం..?**

**సొంత స్థలంపై అక్రమ నిర్మాణం చేశారంటూ ఆరోపణలు...న్యాయం చేయాలని బాధితుల డిమాండ్**

**గుంతకల్లు జూన్ 12 సూర్య న్యూస్:** పట్టణంలోని ప్రశాంతి నగర్‌లో భూ వివాదం కలకలం రేపుతోంది. తనకు చట్టబద్ధంగా అగ్రిమెంట్ అయిన స్థలాన్ని మరొకరు తమదిగా చెప్పుకుని విక్రయించేందుకు ప్రయత్నించడమే కాకుండా, అక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఏపీ ఎంఈడబ్ల్యూ రాయలసీమ ఎనిమిది జిల్లాల మున్సిపాలిటీల వర్కింగ్ సెక్రటరీ టీజీ సురేష్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.గుంతకల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీజీ సురేష్ మాట్లాడుతూ, ప్రశాంతి నగర్‌లోని సర్వే నంబర్లు 338–ఎ, 338–జె పరిధిలో ఉన్న 266 గజాల స్థలాన్ని కడపకు చెందిన కందగడ్డల మంజుల వద్ద నుంచి కొనుగోలు చేసేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 3న అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు తెలిపారు. స్థలం విలువ రూ.39.99 లక్షలుగా నిర్ణయించగా, అడ్వాన్స్‌గా రూ.2 లక్షలు చెల్లించినట్లు వెల్లడించారు.అయితే అదే స్థలాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫిరోజ్ అనే వ్యక్తి తనదిగా పేర్కొంటూ మరో వ్యక్తికి విక్రయించేందుకు ప్రయత్నించాడని



ఆరోపించారు. ఈ క్రమంలో బాధితుల నుంచి అడ్వాన్స్‌గా నగదు కూడా తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. స్థలం కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చిన బాధితులు మాట్లాడుతూ, ఫిరోజ్ చెప్పిన వివరాలను నమ్మి ఒప్పందానికి సిద్ధమైనప్పటికీ, అసలు యజమానిని సంప్రదించిన తర్వాత వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. తమను తప్పుదోవ పట్టించి డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, తన స్థలంలో తన అనుమతి లేకుండా రేకుల షెడ్ నిర్మాణం చేపట్టినట్లు గుర్తించానని టీజీ సురేష్ పేర్కొన్నారు. ఈ విషయమై ప్రశ్నించగా, స్థలం తనదేనంటూ ఫిరోజ్ వాదించాడని ఆరోపించారు. అంతేకాకుండా తనపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ, కులాన్ని ప్రస్తావించి దుర్భాషలాడినట్లు కూడా ఆయన ఆరోపించారు. ఒక స్థలంపై యాజమాన్య హక్కులు లేకుండానే ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నించడం, అడ్వాన్స్‌లు తీసుకోవడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని టీజీ సురేష్ డిమాండ్ చేశారు. భూ వివాదాల్లో అమాయకులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఈ భూ వివాదం గుంతకల్లు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది

### చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు..

## వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ

**గన్నవరం జూన్ 12 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా వైఎస్సార్‌సీపీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం భారీ నిరసన




ర్యాలీ నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్ యం అర్ ఓ కార్యాలయం వెంకటేశ్వర దియోటర్ మీద గా పార్టీ కార్యాలయానికి చేరుకుంది. పార్టీ జెండాలతో కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ సందర్భం యంపిపి అనగాని రవి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్సింరు..ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అన్నవరపు ఎలిజిబెట్ రాణి నిడమానూరు మాజీ సర్పంచి శీలం రంగారావు, సాతూలురి శివ నాగ రాజా కుమారి,సాతులూరి రావి ప్రకాష్, మరీదు రామంజనేయులు, మరీదు రాంబాబు,మేడమ్ రాంబాబు,వై ఎస్ అర్ పార్టీ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### భారత ఆర్మీకి ఎంపికై గాజులపల్లెకు గర్వకారణంగా నిలిచిన బషీర్ బాషా

**మహానంది జూన్ 12 సూర్య న్యూస్:** మండలం లోని గాజులపల్లె గ్రామానికి చెందిన ఎస్.జి. బషీర్ బాషా భారత ఆర్మీ జనరల్ డ్యూటీ (జీడీ) విభాగానికి ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.ఎస్.జి. అబ్దుల్ వహాబ్ కుమారుడైన బషీర్ బాషా చిన్ననాటి నుంచే దేశ సేవే లక్ష్యంగా కృషి చేస్తూ వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన భారత ఆర్మీ నియామక ప్రక్రియలో ప్రతిభ కనబరిచి జీడీ విభాగానికి ఎంపికయ్యాడు.ఆయన ఎంపికైన విషయం అధికారికంగా వెల్లడికావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,



ప్రజాప్రతినిధులు,యువత బషీర్ బాషాను అభినందించి, దేశ సేవలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు భారత ఆర్మీలో స్థానం సంపాదించడం ఇతర యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు. బషీర్ బాషా సాధించిన ఈ విజయం గాజులపల్లె గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీసిటీలో సీఐఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

**భౌగోళిక రాజకీయ సవాళ్లు, వ్యాపార వృద్ధి అవకాశాలపై చర్చ**

**వరదయ్యపాలెం జూన్ 12 సూర్య న్యూస్ :** శ్రీసిటీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ రెండో సమావేశం గురువారం సాయంత్రం



నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల సుస్థిరత, మార్కెట్ అవకాశాలు, పరస్పర సహకారం వంటి అంశాలపై పారిశ్రామిక వేత్తలు చర్చించారు. స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ సి. కుటుంబరావు ముఖ్య అతిథిగా పాల్గొని "భౌగోళిక రాజకీయ అనిశ్చితులు పరిశ్రమలపై చూపుతున్న ప్రభావం -- వాటిని ఎదుర్కొనే వ్యూహాలు" అనే అంశంపై ప్రసంగించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలు వినూత్నత, అనుకూలత, ముందుచూపుతో కూడిన వ్యూహాలను అవలంబించాలని సూచించారు. దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించి, సరఫరా గొలుసు వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని కుటుంబరావు పేర్కొన్నారు. దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక క్లస్టర్‌గా శ్రీసిటీని అభివర్ణిస్తూ, ఎల్‌జీ, డైకిన్, క్యారియర్ వంటి అంతర్జాతీయ సంస్థలు మరియు వాటి సరఫరా సంస్థల అభివృద్ధికి శ్రీసిటీ పారిశ్రామిక అనుకూల వాతావరణం దోహదపడిందన్నారు. ఈ సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) చీఫ్ మేనేజర్ సెంథిల్ మురుగన్ ఎస్ఎంఈ ఐపీఓలు, స్టాక్ మార్కెట్ లిస్టింగ్ అవకాశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. చిన్న, మధ్య తరహా సంస్థలు మూలధన మార్కెట్ల ద్వారా నిధులు సమీకరించి వేగంగా అభివృద్ధి చెందవచ్చని వివరించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో, సీఐఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా సుస్థిర అభివృద్ధిలో శ్రీసిటీ పాత్ర ప్రతిబింబిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల్లో కూడా శ్రీసిటీ పారిశ్రామికవేత్తలు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సమగ్ర అభివృద్ధి, సమాజ సాధికారతే శ్రీసిటీ లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ డైరెక్టర్ సాంబశివరాజు, సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఎస్.నరేంద్ర కుమార్ శరణం, వైస్ చైర్మన్ డాక్టర్ జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు కుటుంబరావు మరియు సీఐఐ ప్రతినిధులు శ్రీసిటీ మౌలిక సదుపాయాలను పరిశీలించారు. డైకిన్, హంటర్ డగ్లస్, రాక్‌వర్త్ తయారీ యూనిట్లను సందర్శించి ఆధునిక ఉత్పత్తి విధానాలను అవగాహన చేసుకున్నారు.

# సంక్షేమ వెన్నుపోటుకు రెండేళ్లు..దద్దరిల్లిన కావలి

**రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యువత వెన్నుపోటు ప్రభంజనం...రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అధికారం, భవిష్యత్ మనదే**

**కూటమికి చెమటలు పట్టిస్తున్న వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం...మండుటెండను సైతం లెక్కచేయక పోరాటంలో కదం తొక్కిన కావలి వైసిపి**

**నెల్లూరు /కావలి జూన్ 12 సూర్య న్యూస్:** చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా వంచించడాన్ని నిరసిస్తూ కావలి నియోజకవర్గం ఒక్కసారిగా ఉవ్వెత్తున లేచింది. మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు, శనివారం కావలి పట్టణంలో "సంక్షేమ వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ, బహిరంగ సభతో నియోజకవర్గం దద్దరిల్లిపోయింది. ఉదయం నుంచే నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా పెద్ద సంఖ్యలో యువత, మహిళలు మరియు రైతులు భారీగా తరలివచ్చారు. నెత్తిన సూర్యుడు నిప్పులు చెరుగుతున్నా, ఆ మండుటెండను సైతం అస్సలు లెక్కచేయకుండా వైసిపి శ్రేణులు చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్లపైకి వచ్చి కదం తొక్కాయి.ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాకముందు 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' అంటూ ఆర్భాటం చేసిన చంద్రబాబు, గద్దెనెక్కిన తర్వాత ఏ ఒక్క వర్గానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదని మండిపడ్డారు. 18 నుండి 60 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తామని చెప్పి ఇప్పుడు మొండిచేయి చూపించారని, ఉచిత బస్సు ప్రయాణం మాటలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి ఇస్తామని యువతను





వంచించారని, తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకూ రూ. 15,000 ఇస్తామని చెప్పి ఏడాది ఎగ్గొట్టి, ఇప్పుడు అరకొర నిధులతో మమ అనిపిస్తున్నారని దుయ్యబట్టారు. 20 లక్షల ఉద్యోగాల ఊసే లేదని, పైగా డీఎస్సీ నోటిఫికేషన్లలో అవకతవకలకు పాల్పడుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ఈ రోజు యువత అంతా రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక ప్రభంజనంలా మారారని స్పష్టం చేశారు.అలాగే రైతాంగాన్ని కూడా ఈ ప్రభుత్వం ఘోరంగా దగా చేసిందని ప్రతాప్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రైతులు స్వర్ణయుగాన్ని చూశారని, ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఈ–క్రాప్ బుకింగ్ జరిగిందని, పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో ఇన్పుట్ సబ్సిడీ అందిందని గుర్తుచేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో రైతులకు సాగునీరు లేదు, గిట్టుబాటు ధర లేదు, చివరికి యూరియా కోసం రైతులు క్యూలైన్లలో అల్లాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. 'అన్నదాత సుఖీభవ' కింద రూ. 20,000 ఇస్తామని చెప్పి, దాదాపు 7 లక్షల మంది రైతులకు కోత విధించడం హాస్యాస్పదమన్నారు. తెలుగుదేశం నాయకులు అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని.. ఈ అరాచకాలకు సహకరిస్తున్న అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అధికారమని, భవిష్యత్ మనదేనని, పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుంటామని భరోసా ఇచ్చారు.

సూర్య
శనివారం 13 జూన్, 2026

## తిరుపతిలో 'కుళ్లిన...
# మాంసం కలకలం..!

**మెట్రో నగరాల నుంచి పాచి వ్యర్థాల దిగుమతి**

**పి.పి. చావడి మటన్ మార్కెట్ కేంద్రంగా సాగుతున్న భారీ నెట్‌వర్క్ రట్టు**

**ప్రముఖులకు సరఫరా హాని మెస్, రేవతి మెస్, నాయుడు మెస్' లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు**

**టన్ను (1000 కిలోలు) కుళ్లిన మేక, గొర్రె తలలు, కాళ్లు స్వాధీనం.. క్రిమినల్ కేసులకు సిద్ధం**

**తిరుపతి జూన్ 12 సూర్య న్యూస్ :** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మరోసారి నకిలీ, నిల్వ ఉంచిన ప్రమాదకరమైన మాంసం దందా కలకలం రేపింది. నగరంలోని ప్రముఖ



పి.పి. చావడి మటన్ మార్కెట్' వేదికగా పెద్ద ఎత్తున సాగుతున్న కుళ్లిన మాంసం నెట్‌వర్క్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎట్టకేలకు రట్టు చేశారు. చెన్నై, హైదరాబాద్ వంటి మహానగరాలలో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన, పూర్తిగా పాచిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్లను అత్యంత తక్కువ ధరలకు కొనుగోలు చేసి, గుట్టుచప్పుడు కాకుండా తిరుపతికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మెట్రో నగరాల్లో విక్రయించకుండా నిల్వ ఉంచిన వ్యర్థాలను, గడువు ముగిసిన మాంసాన్ని రసాయనాలు చల్లి తిరుపతి మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పి.పి. చావడి మార్కెట్‌తో పాటు.. నగరంలో నిత్యం వందలాది మంది భోజనం చేసే హాని మెస్, రేవతి మెస్, నాయుడు మెస్ వంటి ప్రముఖ తిండి కేంద్రాల స్టోరేజ్ రూముల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫ్రీజర్లలో ఎటువంటి లేబుళ్లు, కనీసం ప్యాకింగ్, తయారీ తేదీలు లేకుండా కుళ్లిపోయి, పూర్తిగా నల్లగా రంగు మారిన స్థితిలో ఉన్న సుమారు 1000 కిలోల (ఒక టన్ను) తలకాయ మాంసం, పాయా (కాళ్లను) చూసి అధికారులు సైతం విస్తుపోయారు. తీవ్ర దుర్వాసన వస్తున్న ఈ మాంసాన్ని వెంటనే స్వాధీనం చేసుకుని, నమూనాలను సేకరించి తదుపరి ల్యాబ్ పరీక్షల నిమిత్తం పంపించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న సదరు మెస్‌ల నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు.


**ప్రాణాలకే ప్రమాదం.. వైద్యాధికారుల హెచ్చరిక:** ఇటువంటి కుళ్లిన, ప్రమాదకరమైన బ్యాక్టీరియా (సాల్మొనెల్లా, ఈ–కోలి) చేరిన రసాయన మాంసాన్ని వండి పెట్టడం వల్ల తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి తీవ్రమైన జీర్ణకోశ వ్యాధులు వస్తాయని, కొన్నిసార్లు ఇది ప్రాణాలకే ప్రమాదంగా మారుతుందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర ప్రజలు, పర్యాటకులు హోటళ్లలో దొరికే తలకాయ కూర, పాయా సూప్ వంటి వంటకాలకు ప్రస్తుతానికి దూరంగా ఉండాలని, నమ్మకమైన ప్రదేశాల్లో స్వయంగా చూసి కొనుగోలు చేసుకోవడమే సురక్షితమని అధికారులు సూచిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**విద్యాభివృద్ధికి తోడ్పడాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**బెలుగుప్ప మండలం కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం జూన్ 12 సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెద్దఎత్తున చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు





క్రవారం వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కాగా, బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, ఎన్రోల్మెంట్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో చేరారు, ఆరో తరగతి, ఏడవ, తరగతి వారిగా ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు ఎంతమంది వచ్చారు, తదితర వివరాలు పాఠశాల హెచ్ఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందులోభాగంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ఈరోజు అన్ని పాఠశాలలు తెరుచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను మరింతమందిని చేర్పించాలని, విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ ఎడ్యుకేషన్ అధికారి లక్ష్మన్న, ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ సుధామని, మండల డిప్యూటీ తహసీల్దార్, విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో వైఎస్సార్సీపీ భారీ నిరసన ర్యాలీ

**చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అంటూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు**

**శ్రీకాళహస్తి జూన్ 12 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో భారీ నిరసన





ర్యాలీ నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాత రామసేతు వంతెన వద్ద ప్రారంభమైన ర్యాలీ వైఎస్సార్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమ ర్శించారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు సంక్షేమం, రైతులకు భరోసా కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చలేకపోయిందన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలు ప్రస్తుతం నిలిచిపోయాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని, ప్రజల తరఫున వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ

**'వెన్నుపోటుకు రెండేళ్లు' అంటూ కూటమి ప్రభుత్వంపై ఆగ్రహ జ్వాలలు...క్లాక్ టవర్ నుంచి సాయిబాబా గుడి వరకు ర్యాలీలో హోరెత్తిన నినాదాలు**

**తిరుపతి జూన్ 12 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చంద్రగిరిలో శుక్రవారం నిర్వహించిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' భారీ నిరసన ర్యాలీ విజయవంతమైంది. చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. చిత్తూరు పార్లమెంట్ పరిశీలకుడు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీ పత్రాలను దగ్ధం చేశారు. 'చెట్టు మీద కొంగ.. చంద్రబాబు దొంగ', 'సూపర్ సిక్స్.. సూపర్ మోసం', 'వెన్నుపోటు ప్రభుత్వం మాకొద్దు', 'అబద్ధాల బాబు మాకొద్దు' అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలు, ప్లకార్డులతో సాగిన ర్యాలీ స్థానికంగా ప్రజల దష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా చవ్వా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజల తరఫున వైఎస్ జగన్ చేస్తున్న పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు






పెరుగుతోందన్నారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఈ రెండేళ్లలో ఏమి చేశారని రెండేళ్ల సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. యువతకు నిరుద్యోగ భతి ఇచ్చారా..? ఆడబిడ్డ నిధి ఇచ్చారా..? సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వాన్ని సాగనంపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చివరగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రగిరి నియోజకవర్గంలో గత రెండేళ్లుగా అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. భారీ జనసందోహం, ప్రభుత్వ హామీల పత్రాలు దహనం, హోరెత్తించిన నినాదాలతో చంద్రగిరిలో జరిగిన భారీ నిరసన ర్యాలీ జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వైఎస్ఆర్‌సీపీ నేతలు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎంపీ పురందేశ్వరి

**జనతా వారధిలో వినతుల స్వీకరణ**

**విద్యుత్, నీటి సమస్యలపై అధికారులతో చర్చించి చర్యలకు ఆదేశాలు**


**రాజమహేంద్రవరం జూన్ 12సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జనతా వారధి కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి




పురందేశ్వరి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలు, విద్యుత్ సరఫరా, భూ వివాదాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులు, తాగునీటి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఎంపీ స్వీకరించారు. విద్యుత్, నీటి సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనతా వారధి కార్యక్రమాన్ని చేపట్టామని, "మీ సమస్య మా బాధ్యత" అనే నినాదంతో పార్టీ ప్రజలకు అండగా నిలుస్తోందని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జనతా వారధి కన్వీనర్ శివరామరాజు, యానపు స్వామి, సూరి కిరణ్, బండి సత్యప్రసాద్, మీనాక్షి రెడ్డి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో అనంత్ అంబాని

**శ్రీకాళహస్తి జూన్ 12 సూర్య న్యూస్:** పట్టణం లో వెలిసి ఉన్న శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ





తనయుడు అనంత అంబానీ శుక్రవారం విచ్చేశారు. ఆయ నకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మొదటగా ఆయన రాహు కేతు పూజలు నిర్వహించి, అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదలను అందించారు. అనంతరం ఆనంత్ అంబానీ మాట్లాడుతూ శ్రీకాళహస్తి, గుడిమల్లం దేవాలయాలకు వచ్చే శివరాత్రి నాటికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బీకే వెంకటేశులు, ఏఈఓలు పి.లోకేష్ రెడ్డి,విద్యాసాగర్ రెడ్డి, సంబంధిత ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యాలు..
# మొండి వైఖరి వీడి చర్చలకు రావాలి

**-ఐఎఫ్ టియు రాష్ట్ర కమిటీ డిమాండ్**

**మహబూబాబాద్ జూన్12 సూర్య న్యూస్:** పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ పెంకు కార్మికులు వందలాది మంది బయ్యారం సంత రోడ్డు నుంచి గాంధీ




సెంటరు మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు కార్మికులు భారీగా ర్యాలీ వచ్చి ప్రదర్శన నిర్వహించారు.మహబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో నుంచి వచ్చిన పెంకు కార్మికులను ఉద్దేశించి.. సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ మాట్లాడుతూ పెంకు కార్మికులకు సరైన వేతనాలు లేక పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంకు కార్మికులకు న్యాయమైన వేతనాలు చెల్లించాలని పెంకు యాజమాన్యాలను కోరారు. ఇప్పటికైనా పెంకు యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికులతో చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఎండలకు మగ్గిపోతూ12 గంటలపాటు కష్టపడి పనిచేసినా వారికి అందే వేతనం రూ.300 నుంచి రూ.350 మాత్రమే.చాలా కాలంగా పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేస్తున్నా పెంకు ఫ్యాక్టరీల యాజమాన్యాలు స్పందించకపోవడంతో సమ్మెబాట పట్టామని అన్నారు. ఇల్లెందు, బయ్యారం మండలాల పరిధిలో ఉన్న 11 పెంకు ఫ్యాక్టరీలలో దాదాపు 40 ఏళ్లుగా 128 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఉదయం 6 గంటలకు ఫ్యాక్టరీకి పనికి వచ్చిన కార్మికులు సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తే.. రూ.300 నుంచి రూ.350 వరకు వారికి రోజువారీ వేతనం అందుతుంది. దీంతో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సమ్మె నోటీసులు సైతం ఇచ్చారు. అయినా యాజమాన్యాలు స్పందించకపోవడంతో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సమ్మెకు దిగారు.యాజమాన్యాలు మొండి వైఖరి వీడి కార్మికుల గురించి ఆలోచించాలి.వెంటనే యాజమాన్యాలు కార్మికులను చర్చలకు పిలిచి,ఆమోదయోగ్యంగా వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.అనంతరం స్థానిక తహశీల్దార్ నాగరాజుకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వైబాగుల శ్రీను,ప్రధాన కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు,వంగూరి వెంకన్న,షేక్.పాషా,గణేష్,రవి,సనప పొమ్మయ్య,కోటక్క,సాంబయ్య,ఆదినారాయణ,లక్ష్మణ్,వూకే శివ,కవిత, కాంతమ్మ, రామ్ చందర్, మంగన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ భారీ నిరసన ర్యాలీ

**జగ్గయ్యపేట జూన్ 12 సూర్య న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కోదాడ రోడ్ లోని వైయస్సార్ విగ్రహం, బస్టాండ్ సెంటర్, నెహ్రూ చౌక్, కన్యాకుమారి పాన్ షాప్, పొట్టి శ్రీరాములు విగ్రహం, సాయిబాబా గుడి, ఫైర్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు,జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ల చల్లారావు,రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళలు,యువత, రైతులు, నిరుద్యోగులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలను అబద్ధపు హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో






ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారంపై స్థానిక శాసనసభ్యునికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే టిటిడి కళ్యాణ మండపం, హైవే బస్టాండ్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అన్ని ఖాళీలను గుర్తించి వెంటనే పూర్తి స్థాయి డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, యువత ఆవేదనకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండేళ్లుగా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. వైఎస్ఆర్ సీపీ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వైఎస్ఆర్ సీపీ నిరంతరం పోరాడుతుందని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామాల నాయకులు ,మహిళలు, కార్యకర్తలు, భారీ ఎత్తుగా పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఇంద్ర కీలాద్రి క్షేత్రానికి
# పోటెత్తిన భవాని భక్తులు

**శుక్రవారం అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ**

**క్యూ లైన్ లైన్ ని భక్తులతో కిటకిటలాడాయి..**

**త్వరగా దర్శనంఅయ్యేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపట్టిన ఈవో**

**భక్తుల రద్దీ క్రమబద్ధీకరించిన దేవస్థాన అధికారులు**

**భక్తుల రద్దీ నేపథ్యంలో వివిపి దర్శనాలు రద్దు**

**విజయవాడ జూన్ 12 సూర్య న్యూస్:** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వేసవి సెలవులు ముగియనున్న నేపథ్యంలో ఆఖరి శుక్రవారం కావడంతో భక్తులు వేకువ జాము నుండే భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేసవి సెలవు లు ముగియనున్న నేపథ్యంలో 10 గంటల నుండి భక్తుల రాక విపరీతంగా పెరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈవో వీకే శీనా నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రద్దీ అత్యంత భారీగా పెరగడంతో సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 9.30 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని రకాల వీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. దీనివల్ల క్యూ లైన్లలోని సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం అత్యంత వేగంగా, సులభంగా లభించింది





**కొత్త నీటి సరఫరా విధానానికి విశేష స్పందన:** ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ శీనా నాయక్ ఒకరోజు ముందుగానే భక్తుల రద్దీ విషయమై ప్రణాళికలు రచించినారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల సంచార నీటి డబ్బాల ద్వారా చల్లని తాగునీటిని అందించారు. ఎండలో అలసిపోయిన తమకు లైన్లలోనే నీరు అందించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దీనితో పాటు ఆలయ పరిసరాల్లో నిరంతరాయంగా ఉచిత ప్రసాదం, అన్నదానం విరివిగా పంపిణీ చేశారు. పాలకమండలి, అధికారులు భక్తులకు వివిధ సేవలు అందించారు.

## పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
# జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**పట్టణంలో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం**

**శ్రీ సత్యసాయి జూన్ 12 సూర్య న్యూస్:** జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపల్ పరిపాలనా యంత్రాంగం పనితీరును మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గారు మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు శాతాన్ని, ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కార ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. విధులకు ఆలస్యంగా వచ్చే వారిపై, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పుట్టపర్తి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీల పూడికతీత పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. 'స్పందన' మరియు ఇతర ప్రజా ఫిర్యాదుల విభాగాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని గడువు లోపల నాణ్యతతో పరిష్కరించాలని, దరఖాస్తుదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. పట్టణంలో జరుగుతున్న సిమెంట్ రహదారులు, తాగునీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయ వనరులు, పన్నుల వసూళ్ల ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఉరవకొండలో దద్దరిల్లిన...
# "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన

**కూటమి ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యమని వైఎస్సార్సీపీ విమర్శ**

**ఉరవకొండ జూన్ 12 సూర్య న్యూస్:** పట్టణం లోని శుక్రవారం వైఎస్సార్సీపీ చేపట్టిన "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంతో దద్దరిల్లింది. ఉరవకొండ నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నల్ల రిబ్బన్లు ధరించి, నల్ల బెలూన్లతో పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించిన నాయకులు కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా వై. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చలేక పోయిందన్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాలేదని విమర్శించారు. ప్రజాసంక్షేమాన్ని పక్కనబెట్టి పాలన సాగుతోందని, ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల సాధన కోసం వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగిస్తుందని, ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.






# ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు రెండేళ్లు**

**చింతలపూడి జూన్ 12 సూర్య న్యూస్:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని చింతలపూడి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ కన్వీనర్ కంభం విజయరాజు విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా చింతలపూడిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, యువతకు ఉపాధి అవకాశాలపై స్పష్టత లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. రైతులకు గిట్టుబాటు ధరలు, సాగునీటి హామీలు అమలులో ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరో పించారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రతీకార ధోరణితో ప్రభుత్వం వ్యవహ రిస్తోందని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు.





# ఆపన్న హస్తం చాటిన ఎడ్నమ్మ ఫౌండేషన్

**బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం**

**ఆత్మకూరు (రూరల్ )జూన్ 12సూర్య న్యూస్:** ప్రకాశం జిల్లా అంకుగోపాలపురం నందు సేవ చేస్తున్న సంఘ కాపరి పాస్టర్ సీహెచ్ సేనాపుత్ర ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్ని కుమారి కుటుంబానికి ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1,00,000 ఆర్థిక సహాయం అందజేశారు. మే 1వ తేదీ రాత్రి వలేటివారిపాలెం మండలం రోళ్లపాడు అడ్డరోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పాస్టర్ సీహెచ్ సేనాపుత్ర (45) మృతి చెందగా, ఆయన కుమార్తె బ్యూలారాణి తీవ్రంగా గాయపడి ఒంగోలు వెంకటరమణ నర్సింగ్ హోంలో చికిత్స పొందారు. కుటుంబానికి జీవనాధారం కోల్పోవడంతో పాటు కుమార్తె వైద్య చికిత్స ఖర్చులు, పిల్లల విద్యాభ్యాసం మరియు కుటుంబ పోషణ కోసం సహాయం అవసరమని చిన్ని కుమారి ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. ఆమె విజ్ఞప్తిని పరిశీలించిన ఫౌండేషన్ ప్రతినిధులు బ్యూలారాణి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 70,000, కుటుంబ పోషణ మరియు పిల్లల చదువుల కోసం రూ. 30,000 చొప్పున మొత్తం రూ. 1,00,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలు, పాస్టర్లు, వితంతువులు మరియు అనాథ పిల్లలకు తమ వంతు సహాయం కొనసాగుతుందని తెలిపారు.



# యాడికిలో ఉరుములు, మెరుపులతో వాన జల్లులు

**ఎండల తీవ్రతకు బ్రేక్.. ప్రజలకు ఊరట**

**తొలకరి వర్షాలతో ఖరీఫ్ ఆశలు చిగురిస్తున్న రైతులు**

**మేఘావృతమైన యాడికి.. చల్లబడిన వాతావరణం**

**యాడికి జూన్ 12 సూర్య న్యూస్:** మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వాన జల్లులు కురిశాయి. గత కొన్ని రోజులుగా నమోదవుతున్న తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉదయం నుంచి భానుడి భగభగలతో మండి పోతున్న వాతావరణం సాయంత్రానికి మేఘావృతమై చల్లబడింది. ఈదురు గాలులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురవడంతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆకస్మికంగా కురిసిన వర్షం కారణంగా కొంతసేపు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, వేడి నుంచి ఉపశమనం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోహిణి ఎండల తీవ్రత తగ్గి, మృగశిర కార్తె ప్రభావంతో రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురవాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు. తొలకరి జల్లులతో భూమి చల్లబడిందని, సకాలంలో వర్షాలు కురిస్తే ఖరీఫ్ సాగు పనులకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని రైతాంగం ఆశాభావం వ్యక్తం చేసింది. భారీ ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించగా యాడికి ప్రాంతం మొత్తం చల్లని వాతావరణంతో కళకళలాడింది.





## వీఆర్వోలు అందుబాటులో లేక
# ప్రజల ఇబ్బందులు..!

**రైతులు, విద్యార్థులకు సేవలు ఆలస్యం - ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

**చిలమత్తూరు జూన్ 12 సూర్య న్యూస్:** తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు (గ్రామ రెవెన్యూ అధికారులు) అందుబాటులో లేకపోవడంతో రైతులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాల రెన్యువల్ కోసం వెళ్లినప్పుడు, భూములు లాక్‌లో ఉన్నాయని, వాటిని తొలగించేందుకు తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలను సంప్రదించాలని బ్యాంకు అధికారులు సూచిస్తున్నారని రైతులు చెబుతున్నారు. అయితే కార్యాలయానికి వెళ్లిన తర్వాత సంబంధిత వీఆర్వోలు అందుబాటులో లేకపోవడంతో రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. అదేవిధంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వస్తున్నప్పటికీ, సకాలంలో సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో తమకు సంబంధించిన వీఆర్వో ఎవరో కూడా ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొన్నదని వారు అంటున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలపై అధికారులు సరైన స్పందన ఇవ్వడం లేదని, ప్రజలకు అవసరమైన మార్గదర్శకత్వం కూడా అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రుణాల రెన్యువల్, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల జారీ వంటి కీలక సేవల సమయంలో అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కౌంటర్ ఏర్పాటు చేసి, వీఆర్వోలు మరియు సంబంధిత సిబ్బందిని అందుబాటులో ఉంచాలని రైతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో ప్రజలకు వేగవంతమైన సేవలు అందే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.




# డ్వాక్రా నిధుల దుర్వినియోగం కేసులో ఇద్దరు అరెస్ట్

**నరసరావుపేట జూన్ 12 సూర్యన్యూస్:** డ్వాక్రా మహిళల నిధుల దుర్వినియోగం కేసులో రొంపిచర్ల మండలానికి చెందిన ఏపీఎం సోమశేఖర్, సీసీ సుబ్బారావును పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానం నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో కాకుమాను పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఇద్దరినీ కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు సంబంధించిన నగదు దుర్వినియోగంపై నమోదైన కేసు విచారణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



# టీనేజ్ ప్రెగ్నెన్సీ నిర్మూలనపై శిక్షణా కార్యక్రమం నిర్వహణ

**శ్రీ సత్యసాయి జూన్ 12 సూర్య న్యూస్:** బాల్యవివాహాలతోనే టీనేజ్ ప్రెగ్నెన్సీ సమస్యలు ఉత్పన్నమవుతాయని జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. గురువారం కొత్తచెరువు ఎంపీడీవో కార్యాలయంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ నిర్మూలన, చైల్డ్ సెక్స్ రేషియో మరియు పీసీపీఎన్‌డీటీ చట్టంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏఎన్ఎంలు మరియు ఎంఎల్‌హెచ్‌పీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీఓ శ్రీ మహేష్ మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు టీనేజ్ ప్రెగ్నెన్సీ, చైల్డ్ సెక్స్ రేషియోపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో అన్ని శాఖల సమన్వయంతో ముందస్తుగా టీనేజ్ ప్రెగ్నెన్సీ కేసులను గుర్తించి, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలను అరికట్టడం ద్వారా టీనేజ్ ప్రెగ్నెన్సీలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ కారణంగా తల్లి, శిశువు ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ అపర్ణ, మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే టీనేజ్ ప్రెగ్నెన్సీని సమర్థవంతంగా అరికట్టవచ్చని చెప్పారు. ముందస్తుగా ప్రమాదంలో ఉన్న కిశోర బాలికలను గుర్తించి, వారికి మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా టీనేజ్ ప్రెగ్నెన్సీల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ దిశగా ఐసీడీఎస్ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ శ్రీ మహేష్, డీపీహెచ్ఎన్‌వో శ్రీమతి రేణుక, శ్రీమతి జయంతి సీడీపీఓ, రిసోర్స్ పర్సన్ డాక్టర్ అపర్ణ మెడికల్ ఆఫీసర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ కళాధర్, డీసీపీయూ సిబ్బంది, ఏఎన్ఎంలు మరియు ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.






సూర్య



## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా "మనబడి-మన పండుగ" కార్యక్రమం

**కుప్పం(రూరల్ )జూన్ 12 సూర్య న్యూస్:** మండల పరిధిలోని మల్లనూరు పంచాయతీ పొన్నాంగూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం "మనబడి--మన పండుగ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు భారతి, సీఆర్ఎంటీ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల హాజరు, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ఏ విద్యార్థి కూడా మధ్యలో చదువు మానకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. సీఆర్ఎంటీ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది ఉన్నత స్థాయికి చేరుకుని ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదు

### టీడీపీ నాయకుడు నీలకంఠ విమర్శ

**ఆలూరు రైతుల సమస్యలపై నిజమైన చర్చ జరగాలి,రాజకీయ విమర్శలు వద్దు**

**చిప్పగిరి జూన్ 11 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ రైతుల ప్రయోజనాల పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదని డేగులహాళ్ గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు నీలకంఠ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ప్రయోగ శాల (ల్యాబ్) అంశంపై ఎమ్మెల్యే విరూపాక్షి చేస్తున్న వ్యాఖ్యలపై స్పందించారు.రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కానీ ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూసి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైన విధానం కాదని నీలకంఠ అన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అర్థం చేసుకోవాలని సూచించారు. ఆలూరు నియోజకవర్గ రైతుల సంక్షేమంపై నిజంగా శ్రద్ధ ఉంటే గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలపై కూడా స్పందించాల్సి ఉండేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ల్యాబ్ తరలింపు అంశాన్ని ఆధారంగా చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రజలకు ఉపయోగపడదన్నారు. వ్యవసాయం లాభం తరలించడం లేదని అనవసరంగా ప్రజలను మభ్య పెట్టేందుకు తప్పుడు ప్రచారాలు చేయవద్దని హెచ్చరించారు.రైతులకు అవసరమైన సౌకర్యాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల పేరుతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఆలూరు అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని, సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరగాలని నీలకంఠ పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ ఆరోపణలకు బదులు అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.




## గిరిజన అభివృద్ధియే ఆదివాసీ మిత్ర సంస్థ..!

**హుకుంపేట జూన్ 12 సూర్య న్యూస్** మండలాల్లో 90 గ్రామాల్లో గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సేవ సంస్థ ఆదివాసి మిత్ర సంస్థఈ యొక్క సంస్థ గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక సవాళ్లు ను పరిష్కరించటంలో పని చేస్తుంది. ముఖ్యంగా వాతావరణ మార్పులు ప్రభావాలు,స్థిరమైన జీవనోపాధులను ప్రోత్సహించడం, గిరిజనులు హక్కులు ,వనరులు,విద్యా, ఆరోగ్య సంరక్షణ, మహిళలు సాధికారత, గ్రామ స్థాయి లో సంస్థలు బలోపేతం చేయడం,వాటి ద్వారా పరిపాలన మెరుగుపరచడం,ఉమ్మడి వ్యాపార వ్యవస్థను అభివృద్ధి చేయడం, స్త్రీ, పురుషుల సమానత్వాన్నీ పెంపొందించటం, మరియు గిరిజనులు సంస్కృతి ,సాంప్రదాయాలు పరిరక్షణపై ఈ యొక్క సంస్థ పనిచేస్తుంది. సంస్థ సీఈవో మన్మధరావు ఆదేశాలమేరకు ప్రతి గ్రామంలో పైన తెలిపిన కార్యక్రమాలపై రైతులకు, సిబ్బంది వారి గ్రామంలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే పెదబయలు మండలం పెదకోడపల్లి పంచాయతీ, తాడేపుట్టు గ్రామంలో సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ నందిబోయిన ధర్మారావు ఆదేశాలమేరకు గ్రామంలో పై అంశాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహాసభ కోఆర్డినేటర్ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజనుడు. గిరిజన హక్కులు,చట్టాలపై మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని,అలాగే లింగా వివక్షత లేకుండా సమానత్వంతో ముందుకు నడిచి నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ కోఆర్డినేటర్ వెంకట లక్ష్మీ మాట్లాడుతూ మీరూ పండించే పంటలు వరి, పసుపు కాఫీ, మిరియాలు, చిరుధాన్యాలు వంటివి ప్రకృతి వ్యవసాయ విధానం చేయడం వల్ల ఖర్చు, మరియు శ్రమ తగ్గి అధిక లాభాలు పొందడానికి అవకాశాలు ఉంటాయని సూచించారు. ఈ పంటపై మా సంస్థ రైతులకు అన్నిరకాల ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. పండిన పంటను దళారి వ్యవస్థ వద్ద మోసపోకుండా ఉమ్మడి మార్కెటింగ్ చేసుకొని మ్యాక్స్ సొసైటీ అందించడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మహాసభ గ్రామమిత్ర వెంకటరమణ, ఔట్లెట్ గ్రామ మిత్ర బంగారయ్యమరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విజయోత్సవ సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

**నగరి జూన్ 12 సూర్య న్యూస్:** నింద్ర కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా శుక్రవారం తిరుపతిలో జరిగిన అభివృద్ధి సంక్షేమం విజయోత్సవ సభకు నింద్ర మండలం నుండి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు మండలం నుంచి బస్సులు కారులో మోటార్ సైకిల్ పై నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ సంఘాల నాయకులుభారీగా తరలి వెళ్లారు తరలి వెళ్లిన వారిలో శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి.ఎంపీపీ భాస్కర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు. చిత్తూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు దశరథ వాసు. నాయకులు రవి నాయుడు .బాబు యాదవ్ .వెంకటేష్ రెడ్డి .గంగాధరం నాయుడు.విజయ్ కుమార్. ప్రకాష్. రమేష్. దర్మమినాయుడు. జగన్. నాగభూషణం రాజు. రవిరాజు. భాస్కర్. పరదేశి. దొరస్వామి నాయుడు. విజయ్ కుమార్ నాయుడు. మురళి నాయుడు.కాటయ్య. కుప్పయ్య నాయుడు. రఘు. దేవా. నందా మహిళా నాయకురాలు కోకిల. తదితరులు ఉన్నారు.




## నమ్మకానికి ప్రతిరూపంగా – ఎన్డీయే కూటమి నాయకులు

**శ్రీకాళహస్తి జూన్ 12 సూర్య న్యూస్:** ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తూప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందిస్తూసంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చి రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం నమ్మకానికి ప్రతిరూపంగా నిలిచిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం గత రెండు సంవత్సరాలుగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలతో కలిసి పంచుకోవడానికి తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి విశేషంగా తరలివచ్చి విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల కడుపు నిండితేనే జీవితం ముందుకు సాగుతుందనే భావనతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం జరిగిందని, కేవలం రూ.5 లకే నాణ్యమైన భోజనం అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్ల ద్వారా 9 కోట్లకు పైగా భోజనాలు పెట్టి, రెండేళ్ల కూటమి పాలనలో పేదల కడుపు నింపిన గొప్ప సంక్షేమ కార్యక్రమంగా అన్న క్యాంటీన్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయని గర్వంగా చెబుతున్నారు.రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని, సమాజం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే మహోన్నత సంకల్పంతో చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం, నరేంద్ర మోడీ సహకారంతో "అన్నదాత సుఖీభవ" పథకాన్ని అమలు చేస్తూ, కేవలం రెండేళ్ళ సుపరిపాలనలోనే దాదాపు 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్ల ఆర్థిక సాయం అందించడం ద్వారా వ్యవసాయానికి అండగా నిలిచిన ఘనత ఎన్డీయే కూటమి యొక్క డబుల్ ఇంజిన్ సర్కార్ దే అని కొనియాడారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో 5.5 లక్షల ఇళ్లను అందించిందని, మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి సిద్ధమవుతూ వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భరోసా కల్పిస్తున్న గొప్ప ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమిదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.యం.ఉమేష్ రావు, కాసరం రమేష్,వజ్రం కిషోర్,ఢిల్లీ బాబు, పేట బాలాజీ,కుమార్,కోట చంద్రశేఖర్, యం.యస్.రెడ్డి, అనిల్,రాము, రామ్మూర్తి, రాకేష్, నవీన్, కోలా సుబ్రహ్మణ్యం , కయ్యూరి సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా యోగాంధ్రా కార్యక్రమం

**దేవిపట్నం జూన్ 12 సూర్య న్యూస్ :** యోగా అనేది మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని మండల పరిషత్ పరిపాలనాధికారి ఏఓ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. దేవిపట్నం మండలం ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో 'యోగాంధ్రా' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ నిత్యం యోగాసనాలు వేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా నేటి కాలంలో యువతను వేధిస్తున్న అధిక రక్తపోటు బీపీ, చక్కెర వ్యాధి షుగర్ గ్యాస్ట్రిక్ సమస్యలు, హృద్రోగ గుండె సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని, అనారోగ్య సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు. యోగా అనేది ఒక అత్యుత్తమ ఆరోగ్యకరమైన వ్యాయామమని, మనం తినే ఆహారపు అలవాట్లలో కొన్ని చిన్నపాటి మార్పులు చేసుకుంటూ, యోగాను జీవనశైలిగా మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, కారం రామన్న దొర, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అయినా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే మండల అధికారులు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ దివిటి విజయ శ్రీనివాస్, వివిధ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు.



## స్వయం ఉపాధి అవకాశాలతో మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం

**దేవనకొండ జూన్ 12 సూర్య న్యూస్:** మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఉచితంగా ఎగ్‌కార్ట్ యూనిట్లను అందజేస్తోంది. ఇందులో భాగంగా దేవనకొండ మండల కేంద్రంలో ఎంపికైన మహిళలకు ఎగ్‌కార్ట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మాధవ లక్ష్మమ్మ పాల్గొని టిడిపి నేతలు ఆకుల వీరేష్, రాజసాహెబ్, కాకర్ల శాంతి కుమార్ తో కలిసి లబ్ధిదారులకు యూనిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల బండ్లయ్య, మస్తాన్, రమేష్, మురళి, సుభాన్, రాముడు, బంగి రంగన్న, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే ముప్పిడి

### కొవ్వూరులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**కొవ్వూరు జూన్ 12 సూర్య న్యూస్:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్, ఆర్డీవో ఆనందరావు తదితర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు, వినతులను పరిశీలించిన అధికారులు సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, సమస్యల పరిష్కారంలో పారదర్శకతను పెంపొందించడం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.



## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది: బుగ్గన

**డోన్ జూన్ 12 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళు పూర్తైన సందర్భంగా డోన్ పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొని ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజల్లో నిరాశ నెలకొందని పేర్కొన్నారు. కొత్త పెన్షన్లు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఇచ్చిన పలు హామీలు ఇంకా అమలు కాలేదని అన్నారు. డోన్ ప్రాంతానికి కీలకమైన రైల్వే అండర్‌పాస్ పనులు గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైనప్పటికీ ప్రస్తుతం నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. దేవాలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రైతు సంక్షేమ కార్యక్రమాల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జిల్లా బూత్ కన్వీనర్ల అధ్యక్షుడు ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, డోన్ ఎంపీపీ రేగంటి రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సప్తశైలా రాజేష్, మాజీ వైస్ చైర్మన్ జాకీర్, పుసులూరు మురళీకృష్ణ, పిట్టల జాకీర్ హుస్సేన్, ఇబ్రహీం, కోడె వెంకటేశ్వర్లు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దొంగల దెబ్బకు గుంతకల్లు వణుకు

### రెండు రోజుల్లో మరో భారీ చోరీ.. ప్రజల్లో భయాందోళనలు

### 18 తులాల బంగారం, 10 కిలోల వెండి, రూ.4 లక్షల నగదు అపహరణ

**గుంతకల్లు జూన్ 12 సూర్య న్యూస్:** పట్టణంలో వరుస దొంగతనాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఒక చోరీ ఘటన మరువకముందే మరో భారీ చోరీ చోటుచేసుకోవడంతో ప్రజలు రాత్రివేళల్లో నిద్రపోలేని పరిస్థితి నెలకొంది. తాజాగా ఆలూరు రోడ్డులోని ద్వారకా నగర్‌లో గుర్తుతెలియని దుండగులు ఓ ఇంటిలో భారీ చోరీకి పాల్పడి లక్షల రూపాయల విలువైన బంగారం, వెండి, నగదును అపహరించారు. ద్వారకా నగర్‌లో నివాసముంటున్న స్వర్ణకారుడు షమీ ఉల్లా ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దొంగలు, ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న 18 తులాల బంగారం, 10 కిలోల వెండి, రూ.4 లక్షల నగదు, విలువైన పత్రాలను ఎత్తుకెళ్లారు.బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, వారం రోజుల క్రితం పనిమీద ఇంటికి తాళం వేసి బయలుదేరారు. అదే భవనంలో కింద అంతస్తులో నివసిస్తున్న అద్దెదారులు ఉదయం నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడాన్ని గమనించి ఇంటి యజమానికి సమాచారం అందించారు. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకుని చూడగా తలుపులు పగులగొట్టి ఉండటంతో పాటు బీరువా ధ్వంసమైనట్లు గుర్తించారు. చోరీకి ముందు దొంగలు ఇంటి వద్ద ఉన్న వైఫై కనెక్షన్‌ను తొలగించడం, విద్యుత్ సరఫరాను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిని బట్టి దుండగులు ముందుగానే ఇంటిపై రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళికతో చోరీ చేసినట్లు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వరుస ఘటనలతో కలవరపడుతున్న ప్రజలు ఇటీవల రెండు రోజుల వ్యవధిలోనే మరో చోరీ జరగడం గుంతకల్లు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పట్టణంలో దొంగల ముఠా చురుగ్గా సంచరిస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వరుస చోరీలకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# బాల కార్మికులను బడిలో చేర్చాలి

: కాంగ్రెస్ మహిళా విభాగం

**కర్నూలు జూన్ 12 సూర్య న్యూస్:** 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన ప్రమాదకర పనుల్లోనైనా నియమించడం చట్టరీత్యా నేరమని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. పపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కర్నూలు జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో కార్మిక సహాయ అధికారులు కేశన్న, హేమాద్రి, సమీర్‌లకు కాంగ్రెస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ బాల కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ వారి శారీరక, మానసిక అభివృద్ధికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు ఆటంకం కలగకుండా వారిని పాఠశాలల్లో చేర్పించి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జూలై 15 నుంచి బాల కార్మిక నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని కార్మిక శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లతీఫ్, షాలేమియా, కర్రెమ్మ, నారాయణమ్మ, నాగమద్దమ్మ, తహారాబి, ముక్తార్ బీ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్ర మట్టి మాఫియా పైశాచిక ఆనందం..!

**రైతుల బాధలు వర్ణనాతీతం..పట్టించుకోని సంబంధిత అధికారులు..!**

**జిల్లా కలెక్టర్లర్ దగ్గరకు వెళ్ళాలిఅని అనుకుంటున్న రైతులు గ్రామ ప్రజలు**

**మహానంది జూన్ 12 సూర్య న్యూస్:** మండలం లోని గోపవరం గ్రామంలోనీ ఓ వ్యవసాయ భూమి నుండి ఎర్రమట్టి అక్రమ రవాణా జరుగుతున్న విషయం





వార్తాపత్రికల్లో, సోషల్ మీడియాలలో వస్తున్న విషయం తెలిసిందే, అధికారులు ఎవరూ పట్టించు కోకపోవడంతో ఇష్టానుసారంగా ఎర్రమట్టి మాఫియా పైశాచిక ఆనందం పొందుతుందని రైతులు వాపోతున్నారు. నేడు తాజాగా ఆచార్యా ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల సమీపంలోని కాశిరెడ్డి నాయన దగ్గర ఉన్న పిల్లకాలువగుండా ఎర్ర మట్టి తరలించుకుంటూ రాత్రివేళ రైతులు ఎవరూ లేని సమయంలో ఓ మట్టి కుప్పను దారికి అడ్డంగా విడిచిపెట్టి వెళ్లడంతో రైతులు పండించుకున్న పంటను రవాణా చేసుకునేందుకు ఇబ్బందికరంగా ఉందని, రెండు కిలోమీటర్ల మేర రైతులు అరటి గెలలు, మునక్కాయల మూటలు మోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మట్టి తరలించే వారికి ఉదయం నుండి చెబుతూనే ఉన్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. మండలంలోని అధికారుల సైతం సమస్యను తెలియజేసిన ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని రైతులు తెలుపుతున్నారు. అదేవిధంగా రోడ్డు మొత్తం నాశనం చేశారని రాత్రింబవళ్లు తేడా లేకుండా ఎర్రమట్టి తరలిస్తున్న ఏ ఒక్క అధికారి తెలిసి తెలియనట్టు వ్యవహరించడంపై రైతులు మండిపడుతున్నారు. వ్యవసాయాన్ని కొల్లగొట్టేందుకే మట్టి మాఫియా, మండలంలోని పలువురు అధికారులు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఎర్రమట్టి మాఫియాకు, సహకరిస్తున్న పలువురు మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల రైతులు కోరుతున్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు నిరసనగా ఆలూరులో భారీ ర్యాలీ

**ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తాం : వైకాపా యువ నాయకుడు అశోక్ నాయుడు**

**దేవనకొండ జూన్ 12 సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంలో భాగంగా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి నాయకత్వం వహించగానియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవనకొండ మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు అశోక్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ నాయుడు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం జరిగిన పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగి ప్రజా సమస్యలపై మరింత బలంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ర్యాలీ విజయవంతం కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



# పేద క్రికెట్ క్రీడాకారిణికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**విజయవాడ (రూరల్) జూన్ 12 సూర్య న్యూస్:** క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులు, క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. కృష్ణలంకకు చెందిన ప్రతిభావంతమైన మహిళా క్రికెటర్ బాలి తమలికకు బ్యాట్ కొనుగోలు మరియు ఇతర క్రీడా అవసరాల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాలి తమలిక ఇప్పటికే అండర్-15 రాష్ట్ర మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి తన ప్రతిభను నిరూపించుకుందని, ప్రస్తుతం అండర్-19 జిల్లా జట్టుకు ఎంపికై మరింత ఉన్నత స్థాయికి చేరుకునే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన పేద క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని, యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాలి తమలిక మాట్లాడుతూ తన క్రీడా ప్రస్థానానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన గద్దె క్రాంతి కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తనకు మరింత ప్రోత్సాహాన్నిచ్చిందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించి అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, కొక్కెర తిరుపతయ్య, సింగంశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

**-డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ రాజేందర్**

**మణుగూరు జూన్ 12 సూర్య న్యూస్:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాలని డిఎల్ఎస్ఏ సెక్రటరీ రాజేందర్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీవిద్య టెక్నో జూనియర్ కాలేజ్ నందు శుక్రవారం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేందర్ మాట్లాడుతూ మన దేశంలో బాల కార్మిక వ్యవస్థ అనేది ఎక్కువగా ఉందన్నారు. మన భద్రాద్రి జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువగా బాల కార్మికులు వస్తున్నారన్నారు. తక్షణమే అన్ని విభాగాలు కలిసి వారిని బాల కార్మికులు గా ఉండిపోకుండా చదువుకునే విధంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. మరి ఎక్కువగా 14 సంవత్సరాల లోపు పిల్లలు బాల కార్మికులుగా ఎక్కడైనా పని చేసినట్లయితే తక్షణమే చైల్డ్ లైన్ విభాగానికి సమాచారం అందించాలని తెలిపారు. ఇది ఒక సాంఘిక దురాచారమని వారి చదువులని హరించి వేసే ప్రక్రియ అని తెలిపారు. ఒక కీలకమైన సామాజిక ఆర్థిక సవాలుగా ఇంకా మిగిలి ఉందని బలవంతపు ఆర్థిక కార్యకలాపాల కారణంగా లక్షలాది మంది పిల్లలు తమ బాల్యాన్ని విద్యకు దూరమై సరైన అభివృద్ధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగం భవన నిర్మాణ సంఘం, ఇటుకల తయారీలో వీరిని ఎక్కువగా వినియోగిస్తున్నారన్నారు. అనంతరం సిఐ నాగబాబు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను సమర్థవంతంగా అరికట్టాలంటే కఠినమైన చట్టాలు అమలతో పాటు తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం, బలమైన సామాజిక భద్రత పథకాలు అందించడం ద్వారా అంతమొందించ వచ్చని తెలిపారు. బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కి గాని డయల్ 100 కి గాని ఫోన్ చేసి తెలపాలని కోరారు. మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ ఎక్కడైనా బాల కార్మికులు





పనిచేస్తున్నట్టయితే వెంటనే సమాచారం తెలియచేస్తే ప్రత్యక్షంగా నేనే వచ్చి విచారణ చేసి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే చట్టాలు చాలా కఠిన తరంగా ఉన్నాయని రూ. 20వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుందని తెలిపారు. అలాగే ఏఐడి ఎన్జీవో లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరము ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులను గుర్తించి, బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలల శ్రమదోపిడిని అరికట్టి బాలలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏరియా హాస్పిటల్ డాక్టర్ గౌరీ ప్రసాద్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మాట్లాడుతూ చిన్న వయస్సులో పనులు చేపించడం వలన వారి ఇమ్యూనిటీ పవర్ దెబ్బతిని ఎదుగుదల అనేది లోపిస్తుందని చిన్న వయస్సులో ఎక్కువ బరువులు మోయడం వలన శారీరక సమతుల్యత దెబ్బతింటుందని అనారోగ్యాలు ఎక్కువగా పాలయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ కోఆర్డినేటర్ వి రాజేష్ మాట్లాడుతూ ఏఐడీ సంస్థ గత మూడు సంవత్సరాలుగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో భద్రాద్రి కొత్తగూడెంలో బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడానికి తమ వంతు బాధ్యతగా పనిచేస్తుందని అలాగే దీనికి లైన్ డిపార్ట్మెంట్స్ సహకారం ఎప్పుడూ అందుతుందని తెలిపారు. తమ సంస్థ ద్వారా బాల కార్మిక వ్యవస్థను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమూలంగా నిర్మూలించడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఓ రజిత, మెప్మా టిఎంసి సుశీల, ఆర్ పి ఇందిరా, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ హైమావతి, భద్రమ్మ, భవన కార్మిక సంఘం ప్రెసిడెంట్ శ్రీను, అంగన్వాడీ టీచర్స్, మెప్మా యూనిట్, డి ఎల్ ఎస్ ఏ బాధ్యులు కోటేష్, భవన నిర్మాణ కార్మిక సంగం సభ్యులు, ఏఐడి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, మోహన్ జ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## సూర్యప్రభపై తేజోమయంగా...

# భక్తులను కటాక్షించిన వేణుగోపాలస్వామి

**బ్రహ్మోత్సవ వైభవంతో భక్తి పారవశ్యంలో మునిగిన కార్వేటినగరం**

**తిరుమల జూన్ 12 సూర్య న్యూస్:** కార్వేటినగరం రుక్మిణి--సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై దివ్యంగా విహరించి భక్తులకు అభయానుగ్రహాలు ప్రసాదించారు. గ్రామ వీధులన్నీ గోవింద నామస్మరణలతో మారుమోగగా, భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.



**జగత్తుకు చైతన్యప్రదాత సూర్యనారాయణుని మహిమ..** సూర్యుడు తేజోనిధి, సకల జీవరాశులకు ప్రాణాధారం. వర్షాలు, పంటలు, ఔషధాలు, ప్రకృతిలోని సమస్త చైతన్యానికి మూలకారణమైన సూర్యతేజస్సుకు ప్రతీకగా స్వామివారు సూర్యప్రభ వాహనంపై దర్శనమివ్వడం విశేష ఆధ్యాత్మిక సందేశాన్ని అందించింది.

**రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారి అనుగ్రహం...** బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 7.30 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారు చంద్రప్రభ వాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**జూన్ 13న రథోత్సవం...** వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శనివారం ఉదయం 7.30 గంటలకు రుక్మిణి-సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రథంపై గ్రామ వీధుల్లో విహరించి స్వామివారు భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. అశ్వవాహనంపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు,ఆలయ అర్చకులు, అధికారులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు

**భవన మరమ్మతులు,అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తాం**

**యువత,విద్యార్థులకు లైబ్రరీ ఉపయోగకరంగా మారే విధంగా కృషి చేస్తాం- సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్**

**మహబూబాబాద్ జూన్ 12 సూర్య న్యూస్:** బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయ భవనాన్ని అభివృద్ధి చేసి, గ్రామ యువతకు మరియు విద్యార్థులకు ఉపయోగపడేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు వెంటనే స్పందించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డి సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులను పంపగా వారు శుక్రవారం గ్రంథాలయ భవనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. భవన మరమ్మతులు,అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన,పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పాటుకు చేపట్టాల్సిన పనులను పరిశీలించి, త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని యువత, విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా మారే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, తుంగతుర్తి మోహన్ రావు,పంచాయతీ సెక్రటరీ జక్కి రఘువీర్,గట్టు చేతన్ సాయి గౌడ్,తోటపల్లి ప్రవీణ్,షేక్ పాషా,గుడ్డురి సాయి తదితరులు పాల్గొన్నారు.





# వాడపల్లి వెంకన్నకు భక్తులు విరాళం

**కోనసీమ/ఆత్రేయపురం జూన్ 12 సూర్య న్యూస్:** వాడపల్లి వెంకన్నకు భక్తులు విరాళం అందజేశారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి అన్నదాన అభివృద్ధికి భారీ విరాళాలు భక్తులు అందజేస్తున్నారు. రావులపాలెం చెందిన మల్లిడి శ్రీనివాసరెడ్డి, లోక పుష్పావతి దంపతులు వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న. అనంతరం 50,116 రూపాయలు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి సత్కరించారు అనంతరం కృతజ్ఞతలు తెలిపారు.



# మహానందిలో ఘనంగా నందీశ్వర అభిషేకం

**మహానంది జూన్ 12 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో నందీశ్వరుడు జన్మించిన మహానంది క్షేత్రంలో శుక్రవారం అధిక జ్యేష్ఠ మాస బహుళ త్రయోదశి (ప్రదోష సమయంలో) నంది ప్రదోషం సందర్భంగా ప్రదోషకాల నందీ శ్వరాభిషేకం వైభవంగా జరిగింది. ముందుగా గణపతి పూజ,ద్రవ్యపూజ, పీఠార్చన, పంచోపచారాలు చేసిన తరువాత శాస్త్రోక్తంగా ఆలయ వేద పండితులు రవిశంకర్ రాని, నాగేశ్వర శర్మ తదితరులు అభిషేకం నిర్వహించడమైనది. ఈ అభిషేకంలో హైదరాబాద్,అనంతపురం, గుంటూర,నంద్యాల వాసులతోపాటు అమెరికా నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



# జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా యోగాంధ్రా కార్యక్రమం

**దేవిపట్నశీ జూన్ 12 సూర్య న్యూస్ :** యోగా అనేది మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని మండల పరిషత్ పరిపాలనాధికారి ఏఓ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. దేవిపట్నం మండలం ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో 'యోగాంధ్రా' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ... నిత్యం యోగాసనాలు వేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా నేటి కాలంలో యువతను వేధిస్తున్న అధిక రక్తపోటు బీపీ, చక్కెర వ్యాధి షుగర్ గ్యాస్ట్రిక్ సమస్యలు, హృద్రోగ గుండె సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని, అనారోగ్య



సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు. యోగా అనేది ఒక అత్యుత్తమ ఆరోగ్యకరమైన వ్యాయామమని, మనం తినే ఆహారపు అలవాట్లలో కొన్ని చిన్నపాటి మార్పులు చేసుకుంటూ, యోగాను జీవనశైలిగా మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, కారం రామన్న దొర, మాజీ మండల అధ్యక్షులు మరిశేట్ల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అయినా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే మండల అధికారులు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ దివిటి విజయ శ్రీనివాస్, వివిధ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

శనివారం 13 జూన్, 2026

# సూర్యవెలుగు వార్తకు విశేష స్పందన

## క్షమాపణ చెప్పిన కండక్టర్

**చౌడేపల్లి జూన్ 12 సూర్య న్యూస్ :** మండలంలోని పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ, బాలసముద్రంకు చెందిన గుండ్లూరు కృష్ణమూర్తి తన సొంత పనుల నిమిత్తం



మంగళవారం సొంతపనుల నిమిత్తం పుంగనూరుకు వెళ్ళి తిరుగుముఖం పట్టాడు. బస్సు పుంగనూరు నుండి కలికిరి వెళ్తుంది. బస్సు నెంబర్ ఏపి03 జడ్ 5231 ఉదయం 11 గంటల సమయానికి కృష్ణమూర్తి బస్సు ఎక్కాడు. బస్సు కండక్టర్ టికెట్


సూర్య
వృద్ధుడిపై చెయ్యి చేసుకున్న కండక్టర్..!

అడగడంతో ఆధార్ కార్డు చూపిస్తూ ఇరవై రూపాయల నోటు ఇవ్వడంతో కండక్టర్ చిందులు వేస్తూ, దుర్భాషలా డుతూ నేనేమైనా మీకు కూలి మనిషినా ప్రతి ఒక్కరికి చిర్లల ఇవ్వడానికి అన్నాడుని ఆయన తెలాపారు. అనంతరం టికెట్టుకు పోగా మాగిలిన చిర్లల కోసం కృష్ణమూర్తి అడుగగా చాలా హీనంగా నోటితో చెప్పుకోలేని విధముగా మాట్లా డినట్లు కృష్ణమూర్తి తెలియజేశారు. అంతే కాకుండా వృద్ధుడు అని కూడా చూడకుండా తన క్యాష్ బ్యాగ్ తో కొట్టగా కృష్ణమూర్తి క్రిందపడబోతే ప్రయాణీకులు పట్టుకున్నారు. ఈ విషయం పైన పుంగనూరు డిపో మేనేజర్ కు రాత పూర్వకంగా పిర్యాదు చేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని కృష్ణమూర్తి వాపోయాడు. ఈ విషయం పైన స్పందించిన అధికారులు కండక్టర్ ను పిలిచి విచారించి, కండక్టర్ వద్ద ఇకమీదట క్షమాపన చెప్పించారు. ఇటువంటివి పునరావృతం కాకుండా సూసుకుంటామని ఆయన తెలియజేశారు.

# రెండేళ్ల పాలనపై వైఎస్సార్సీపీ ఆగ్రహం

## ఉదయగిరిలో భారీ నిరసన ర్యాలీ

**ఉదయగిరి జూన్ 12 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజలకు నరకయాతనగా మారిందని ఆరోపిస్తూ ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ




ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ట్యాంక్‌బండ్ నుంచి మసీదు వరకు జరిగిన ఈ ర్యాలీలో ఎనిమిది మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయగిరి వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువ నాయకుడు అభినవ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్రంలో రాక్షస పాలనకు రెండేళ్లు పూర్తయ్యాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించింది. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రజలకు అండగా నిలవలేని ప్రభుత్వం ఉండటం వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడుతోంది అని విమర్శించారు. రెండేళ్ల పాలనలో పలువురు వైఎస్సార్సీపీ నేతలు హత్యలకు గురయ్యారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆయన ఆరోపించారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు వైఎస్సార్సీపీ తరఫున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులు, నిరుద్యోగులు, సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ర్యాలీలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. "వెన్నుపోటు పాలనకు రెండేళ్లు -- హామీల అమలే ప్రజల డిమాండ్" అంటూ నినాదాలతో ఉదయగిరి పట్టణం మార్మోగింది.

## కూటమి విజయోత్సవ సభకు తరలివెళ్లిన

# టీడీపీ నాయకులు

**పొదలకూరు జూన్ 12 సూర్య న్యూస్** తిరుపతిలో నిర్వహించనున్న కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభకు హాజరయ్యేందుకు పొదలకూరు మండలం నుంచి టీడీపీ





నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ సంఖ్యలో వివిధ వాహనాల్లో బయలుదేరారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన టిడిపి పార్టీ శ్రేణులు కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా తరలివెళ్లడం పట్టణంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పింది. పొదలకూరు పట్టణంలోని రామనగర్ సెంటర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై, విజయోత్సవ సభ ప్రాధాన్యతపై చర్చించారు. అనంతరం జెండాలు, బ్యానర్లతో నినాదాలు చేస్తూ తిరుపతి వైపు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని, వాటి ఫలితంగానే ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. తిరుపతిలో నిర్వహించే విజయోత్సవ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవుతున్నారని, ఈ సభ కూటమి ప్రభుత్వ విజయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సభను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు బి. మల్లికార్జున నాయుడు, కె. భాస్కర్ రెడ్డి, వి. రాజశేఖర్ రెడ్డి కలిసేటి శ్రీనివాసులు రెడ్డి అడపాల సుధాకర్ రెడ్డి ,డేగ యశ్వంత్ రెడ్డి గంటా మల్లికార్జున్ యాదవ్, ఏ. శ్రీనివాసులు, కె. సందీప్, మురళి, వెంకటరత్నం నాయుడు, షేక్ ఖాదర్ బాషా వెన్నపూస శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి రావుల శ్రీనివాస్ గౌడ బాల్రెడ్డి హనుమారెడ్డి మండలంలోని పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పొదలకూరు నుంచి వందలాది మంది తిరుపతికి బయలుదేరడంతో పట్టణ ప్రధాన వీధుల్లో పార్టీ శ్రేణుల సందడి కనిపించింది.

# రెండేళ్లపాలనపై పెల్లుభికిన ప్రజాగ్రహం...భారీగా బైక్ ర్యాలీ

### పాలక ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో హోరెత్తిన నగరి పట్టణం...హామీలు ఎగనామం... ప్రజలకు పంగనామం- మాజీ మంత్రి ఆర్కే రోజా

### ప్రజాకంఠక పాలనపై తిరగుబాటు - భూమన

### చంద్రగ్రహణం ఏడాదికి ఒకసారి వస్తే చంద్రబాబు గ్రహణం ఐదేళ్లు ఉంటుంది-జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి

**నగరి జూన్ 12 సూర్య న్యూస్:** 143 హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చి గెలిచిన చంద్రబాబు ప్రభుత్వం ఏ హామీ నెరవేర్చక పంగనామాలే పెట్టిందని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శుక్రవారం 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమంలో భాగంగా భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన 2024 మేనిఫెస్టో 420 మేనిఫెస్టోగా మారిపోయిందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చపత్రికల్లో కోట్లాది రూపాయలు ఇచ్చి భజనలు చేయడం మినహా ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. 18 నుంచి 60 వరకు ఇంట్లో ఎందరుంటే అందరికీ నెలకు రూ. 1500 ఇస్తామన్నారని ఆ హామీ ఏమైందన్నారు. నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగలకు నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారని అదెక్కడన్నారు. తల్లికి వందనం ఒక ఏడాది పంగనామం పెట్టి మళ్లీ అరకొరగా ఇచ్చి మళ్లీ ఎగనామం పెట్టలేదా అని ప్రశ్నించారు. నెలకు రూ.10వేలు ఇస్తానని ఆశచూపి రెండు లక్షల 60 వేల మందిని తొలగించి మోసం చేసింది చంద్రబాబు కాదా అన్నారు. పాఠశాలు ప్రారంభమైన ఇప్పటికీ విద్యార్థులకు బ్యాగులు, బెల్టులు, షూలు ఏవీ ఇవ్వలేదన్నారు. ఒక్కపాఠశాలను నవీకరించలేదని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను పూర్తిచేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు మహిళలను మోసం చేసిన ఘనత ఎవరికైనా ఉంది అంటే అది చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మాటల్లోనైనా జనాన్ని మభ్యపెడతామని మహానాడు అంటూ గొప్పలు చెప్పుకున్నారని అదీ సక్సెస్ కాకపోవగంతో నేడు మూడు ప్రాంతాల్లో విజయోత్సవ సభలు పెట్టి అబద్దాలను అతికేలా చేప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అమరావతిలో కేంద్ర ప్రభుత్వం కట్టే భవనాలు చదరపు అడుగుకు రూ. 5500 చొప్పున వెచ్చిస్తుంటే అదే ప్రాంతంలో చంద్రబాబు కట్టించే భవనాలకు చదరపు అడుగకు రూ. 20000 వెచ్చించడం లోపాయకారి ఒప్పందాలకు నిలువుటద్దమైందన్నారు. నిర్మాణాల పేరిట వారు ఎలా దోచుకుంటున్నారో ప్రజలకు ఇట్టే అర్థమౌతోందన్నారు. దోపిడీ కోసం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి నిర్మాణాల పేరిట దోచుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఫెయిల్యూర్ అయ్యే సమయంలో ప్యాకేజీ స్టార్లయిన పవన్, షర్మిళను తీసుకురావడం డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబు నీచరాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ఆయన పాలనలో వివేకానందరెడ్డి చనిపోతే అప్పుడు ఎఫ్ఐఆర్ కూడా వేయకుండా, విచారణ చేపట్టకుండా వదిలేసిన చంద్రబాబు నేడు దానిపై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. వలంటీర్ల ద్వారా కులభావన లేదా అని కాపుల కాళ్లపట్టుకొని గెలిచిన పవన్ నేడు వారిని గాలికొదిలేశారన్నారు. ఉమెన్ ట్రాఫికింట్ అవుతోంది మహిళలు గల్లంతయ్యారు, సుగాలి ప్రీతికి న్యాయం చేస్తా అంటూ రాజకీయాల్లోకి వచ్చిన పవన్ గల్లంతైనట్లు చెప్పే వారిని నేడు ఎందుకు కనిపెట్టలేదన్నారు. నాడు చెప్పిన ఇంటలిజెన్స్ నేడు ఏమైందన్నారు. సుగాలి ప్రీతి తల్లికి ఆయన







ఎందుకు న్యాయం చెయ్యలేదన్నారు. వార్షిక పనితీరు పట్టికలో ఆయన పనితీరు చివరి స్థానంలో ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 5 వందల మందిని గుర్తించి ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షలు ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చూస్తామని పవన్ రూపొందించిన షణ్ముగ వ్యూహం నేడు ఏమైందన్నారు. విజయ్ తొలిసారి రాజకీయంలోకి సింగిల్‌గా వచ్చి సీఎం అయ్యారన్నారు. నేడు ప్రజలకు కావాల్సింది నిమిషాల్లో చేస్తున్నాడన్నారు. స్కూలు పిల్లల విషయంలో ఆయన పనితీరును దేశమంతా ప్రశంసిస్తోందన్నారు. మన రాష్ట్రంలో డీఎస్సీలో అవకతవలులు చేశారన్నారు. మెగాడీఎస్సీని దగా డీఎస్సీగా మార్చేశారన్నారు.

**ఇది చంద్రబాబు పాశవిక పాలనపై తిరగుబాటు- కరుణాకర్‌రెడ్డి**

రెండేళ్ల చంద్రబాబు పాశవిక పాలనపై ప్రజాగ్రహమే ఈ తిరుగుబాటు అని జిల్లా పార్టీ అధ్యక్షులు భూమనకరుణాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేటి ప్రజాగ్రహం చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలకు చేసిన వెన్నుపోటుకు నిరసన అన్నారు. వంచన, ద్రోహం లక్ష్యాలుగా పనిచేసే చంద్రబాబు తీరుకు నిరసన అన్నారు. 143 హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ఇచ్చి ఏమార్చినందుకు ప్రజాగ్రహమే ఈ నిరసన అన్నారు. అత్యంత కంఠకంగా జరుగుతున్న పాలకు వ్యతిరేకతే ఈ తిరుగుబాటన్నారు. మహిళలు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, వాళ్లు, వీళ్లు అన్న తేడా లేకుండా అందరినీ మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపైనా, వైఎస్సార్‌పైన నిందలు మోపుతూ, వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతూ అయనకు వంత పాడే పచ్చ పత్రికల్లో అసత్య కథనాలను ప్రచురిస్తూ అత్యంత నీచమైన పాలనను నేడు కొనసాగిస్తున్నారన్నారు. చంద్రగ్రహణం ఏడాదికి ఒకసారే వస్తుందని చంద్రబాబు గ్రహణం ఐదేళ్లు ఉంటుందన్నారు.

**విన్నూత్నంగా పంగనామాలతో నిరసన...** ప్రభుత్వం రెండేళ్లుగా హామీలు అమలు చేయకుండా ప్రజలకు పంగనామాలు పెడుతోందనే నిరసనగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ నుదిటిపై పంగనామాలు పెట్టుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి రోజా కూడా పంగనామాలు ధరించి నిరసన వ్యక్తం చేయడం ఆకర్షణగా నిలిచింది. భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. **అభివృద్ధి అంటే నాన్న విగ్రహాలు పెట్టుకోవడం కాదు...** నగరి నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మాజీ మంత్రి ఆర్కేరోజా ఆరోపించారు. తాము పార్కులు, ఆస్పత్రులు, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు, క్రిమేషన్ షెడ్డుతో శ్మశానంలో వసతులు, డయాలసిస్ సెంటర్, షాదీమహల్ అంటూ ఎన్నో చేసి అభివృద్ధి ఎలా ఉంటుందో చూపామని ప్రస్తుత ఎమ్మెల్యేకు ఆయన తండ్రి విగ్రహాలు ప్రతి మండలంలో పెట్టడమే అభివృద్ధిగా కనిపిస్తోందన్నారు. కార్యాలయాల ఆవరణల్లోనే విగ్రహాలు పెట్టేస్తున్నారన్నారు. మరోవైపు నియోజకవర్గంలో గంజాయి విపరీతంగా ప్రవహిస్తోందన్నారు. ఎమ్మెల్యే అనుచరులే గంజాయి రవాణాలో పలుమార్లు పట్టుబడ్డారు. పలురూపాల్లో లభిస్తున్న గంజాయితో విద్యార్థుల జీవితాలు నాశనమైతున్నాయన్నారు. నియోజకవర్గంలోని కొండలు, గుట్టలు కరిగిపోతున్నాయని, కుశస్థలిలో ఇసుకను ఊడ్చేస్తున్నారని, చెరువు, గుంటల్లో మట్టిని వదలడం లేదన్నారు. నేడు అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ఎవరు ప్రజలకు మంచి చేస్తూ అండగా ఉన్నారో, ఎవరు ప్రజలకు అన్యాయం చేస్తున్నారో ప్రజలే తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ నగరికి వెళ్లిచూస్తే తన అభివృద్ధి ఏంటో తెలుస్తుందని అంటున్నారని నగరికి వచ్చి చూస్తే వరుసకట్టి మట్టిని తీసుకెళ్లే టిప్పర్లే కనిపిస్తోందన్నారు. దోచుకోవడమే తప్ప సూపర్ సిక్స్ అమలు అవుతుందో లేదో ఆయన ఎప్పుడైనా పరిశీలించారా అని ప్రశ్నించారు. మా మేనిఫెస్టో తీసుకువస్తాం, మీ మేనిఫెస్టో తీసుకురండి ఎవరు ఎన్ని హామీలు అమలుచేసారో ఇట్లే తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు. ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉందన్నారు. వారిచ్చిన 420 మేనిఫెస్టోను మెడలు వంచి అమలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పారీ నియోజకవర్గ పరిశీలకులు రాహుల్‌రాజా రెడ్డి, నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## స్వల్ప అస్వస్థత కు గురైన మాజీ ఎమ్మెల్యే

# రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**నెల్లూరు/ కావలి జూన్ 12 సూర్య న్యూస్:** 'వెన్నుపోటుకు రెండేళ్ల' కార్యక్రమం సందర్భంగా నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో నిర్వహించిన ర్యాలీలో మాజీ



ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి తీవ్రమైన ఎండ కారణంగా కొంత అస్వస్థతకు గురయ్యారు. నాలుగు నెలల క్రితమే ఆయనకు బైపాస్ సర్జరీ జరిగినప్పటికీ... కార్యకర్తలు, నాయకుల కోసం, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకు ఆయన వెనుకాడకుండా రోడ్డుపైకి వచ్చారు. తొలుత తన నివాసం వద్ద నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద వరకు సాగిన ఈ ర్యాలీలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం ఎండ తీవ్రత తట్టుకోలేక కొంత అస్వస్థతకు గురయ్యారు. గమనించిన పట్టణ నాయకులు కార్యకర్తలు ఆయనను వైద్యుల సలహా మేరకు తన నివాసానికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు స్పష్టం చేశారు. కార్యకర్తలు అభిమానులు నాయకులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలి - ఎంవి ఫౌండేషన్

**హొళగుంద జూన్ 12 సూర్య న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న బడిఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలని ఎంబి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సేవానాయక్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వందవాగిలి, సుళువాయి, లింగంపల్లి, నేరనికి తదితర గ్రామాలలో "పిల్లలు బడికి పెద్దలు పనికి", పిల్లల కష్టం-దేశానికి నష్టం, అనే నినాదాలతో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం 6 నుండి 14




సంవత్సరాల పిల్లలు అందరూ బడిలో ఉండాలని అన్నారు. అలాగే బడి బయట ఉన్న పిల్లల పట్ల కూడా ప్రజలకు తెలిపి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాలల ఎస్ఎంసి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, అంగన్వాడి టీచర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుదిరి వద్ద దారుణ హత్య

## కేసును పర్యవేక్షిస్తున్న నాయుడుపేట ఇంచార్జ్ సిఐ సంగమేశ్వర రావు

**సూళ్ళూరుపేట జూన్ 12 సూర్య న్యూస్:** మండలం లోని కుదిరి గ్రామం పరిధిలోని శ్రీహరికోట రోడ్డు మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. రోడ్డు పక్కన ఉన్న వ్యూ పాయింట్ వద్ద పురుషుడి మృతదేహం పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూళ్ళూరుపేట ఎస్సై అజయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ కేసును నాయుడుపేట ఇంచార్జ్ సిఐ సంగమేశ్వర రావు పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆదేశాల మేరకు దర్యాప్తును వేగవంతం చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉండవచ్చని, అతను చూడటానికి బిచ్చగాడిలా ఉన్నాడని, కాలి వైకల్యంతో కుంటుతూ నడిచే అలవాటు ఉందని ప్రాథమిక విచారణలో తేలింది. రాత్రి వేళ దుండగులు పథకం ప్రకారం అతని



తలపై రాయితో బలంగా కొట్టడంతో పాటు, పొట్ట భాగంలో కత్తితో పొడిచినట్లు గాయాలు ఉన్నాయని ఎస్సై అజయ్ కుమార్ వివరించారు. ఘటనా స్థలంలో విచారణ పూర్తి చేసిన పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్ళూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. హత్యకు గల కారణాలు మరియు నిందితుల ఆచూకీ కోసం ఇంచార్జ్ సిఐ సంగమేశ్వర రావు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. క్లూస్ టీమ్ సేకరించిన ఆధారాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. స్థానికులు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గమనించినా, సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com